TIMES OF VARTHA (22-12-23)FFF_times of varha main (13-2).qxd 12/22/2023 5:55 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శుక్రవారం, 22 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 169 | పేజీలు 09 | వెల : 6/-


## పార్లమెంట్‌లో స్మోక్ బాంబ్

- దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు
- కేసులో మరో ఇద్దరి అరెస్ట్



**న్యూఢిల్లీ,డిసెంబర్21 :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో జరిగిన భద్రతా లోపాలపై దర్యాప్తు చేస్తున్న క్రమంలో మరో ఇద్దరిని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఇందులో ఓ డిఎస్పీ స్థాయి అధికారి కుమారుడు కూడా ఉన్నారు. లోక్ సభలోకి ఇద్దరు దుండగులు ప్రవేశించి కలర్ స్మోక్ వెదజల్లడం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇప్పటికే ఆరుగురు అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారి స్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మరో ఇద్ద రు వ్యక్తులను

## చీఫ్ ఎలక్షన్ కమిషన్ నియామకం

### సిఇసి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ,డిసెంబర్21 :** అత్యంత వివాదాస్పదమైన సీఈసీ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల నియామక బిల్లుకు గురువారం లోక్ సభ ఆమోదం తెలిపింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనరల్ నియామకం, సర్వీస్, పదవీకాలం నియంత్రించే బిల్లును ఇప్పటికే రాజ్యసభ ఆమోదించింది. 2023 మార్చిలో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్యానెల్ సలహామేరకు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేయాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అయితే ప్రభుత్వం చట్టాన్ని తీసుకొచ్చేవరకు ఈ తీర్పు మంచిదని కోర్టు అభిప్రాయపడింది. భారత ఎన్నికల సంఘంలోని ముగ్గురు కీలక సభ్యుల నియామకానికి సంబంధించిన విధివిధానాలను ఏర్పాటు చేయడం ఈ బిల్లు లక్ష్యం. కొత్త చట్టం ప్రకారం.. సీఈసీ, ఇతర ఈసీలను ఎంపిక చేసే ప్యానెల్ లో ప్రధాన న్యా యమూర్తికి బదులుగా కేంద్ర మంత్రిని నియ మించింది. అయితే ఈ కొత్త చట్టంలో అత్యు న్నత పోల్ అధికారుల నియామకంపై

మిగతా 9లో..

## విద్యుత్ అక్రమాలపై
# వాడీవేడీ చర్చ




- శ్వేతపత్రం విడుదల చేసిన భట్టి
- అప్పులు చేసి ఆస్తులు పెంచామన్న జగదీశ్ రెడ్డి
- గత ప్రభుత్వం తీరుపై మండిపడ్డ అధికార పక్షం
- ప్లాంట్ల పేరుతో దోపిడీ చేశారని కోమటిరెడ్డి ఆరోపణలు

**హైదరాబాద్,డిసెంబర్21 :** తెలంగాణ అసెంబ్లీలో విద్యుత్ అక్రమాలపై వాడీవేడీ చర్చ సాగింది. వాదోపవాదాలు సాగాయి. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలపై విపక్ష సభ్యులు విమర్శలు సంధించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల చేశారు. దీనిపై సభలో లఘు చర్చ ప్రాంభం కాగా, మాజీమంత్రి జగదీశ్ రెడ్డి గత నిర్ణయాలను సమర్థించుకున్నారు. అయితే రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఏ రంగం అభివృద్ధి చెందాలన్న విద్యుత్ అవసరమని.. అలాంటి విద్యుత్ ఉత్పత్తి, ధీంట్లో ఇబ్బందులపై రాష్ట్ర ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియాలనే ఆలోచనతో శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పురోగతి, అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషిస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి, వ్యవసాయ రంగం పురోగతికి, సేవారంగం అభివృద్ధికి నమ్మకమైన విద్యుత్ సరఫరాయే వెన్నెముకని అన్నారు. వైద్య రంగంలో అత్యవసర సేవలకైనా, రవాణా, సమాచార రంగాల మనుగడకైనా నాణ్యమైన విద్యుత్ సరఫరా చాలా ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజల నాణ్యమైన జీవన శైలిని సూచించేది కూడా విద్యుత్ అని ఆయన వ్యాఖ్యానించారు. మొత్తంగా చూస్తే ఆర్థిక, నిర్వాహణ పరంగా విద్యుత్ రంగం పరిపుష్టిగా ఉండడం రాష్ట్ర మనుగడకు చాలా అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి జెన్‌కోలో విద్యుత్ సామర్థ్యం 4,365.26 మెగావాట్లుగా ఉందిని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పాటు కన్నా చాలా ముందు గానే.. ఆనాటి నాయకుల ముందు చూపుతో

మిగతా 9లో..

## కేరళలో పెరుగుతున్న
# కోవిడ్ కేసులు



- ఒక్క కేరళలోనే 300 కేసులు వెలుగులోకి
- ఇప్పటికే ముగ్గురు వ్యక్తులు దుర్మరణం

**తిరువనంతపురం,డిసెంబర్21 :** దేశవ్యాప్తంగా కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం...గత 24 గంటల్లో 358 కరోనా కేసులు నమోదయ్యాయి. ఇందులో ఒక్క కేరళలోనే 300 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే కేరళలో కరోనా సోకి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 2669గా ఉంది. కొవిడ్ వ్యాప్తి చెందినప్పటి నుంచి ఇప్పటి వరకూ కేరళలో చనిపోయిన వారి సంఖ్య 72,059కి చేరుకుంది. గత 24 గంటల్లో 211 మంది కొవిడ్ నుంచి కోలుకున్నారు. కొత్త కొవిడ్ వేరియంట్ కారణంగా ఉన్నట్టుండి కేసుల సంఖ్య పెరుగుతోంది. ఈ వేరియంట్ చాలా వేగంగా వ్యాప్తి చెం దుతోంది. ముఖ్యంగా కేరళలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఇప్పటికే అప్రమత్తమైంది. కొవిడ్ బాధితులకు చికిత్స అందించేందుకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తోంది. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు

మిగతా 9లో..

## పదవుల కోసం
# పార్టీలు మారలేదు



- రాష్ట్రసాధన కోసమే పొత్తులు పెట్టుకున్నాం
- ఓడిపోయామనే అక్కసుతలో గజ్వేల్, సిద్ధిపేటలపై విమర్శలు
- కరెంట్ బిల్లులు కట్టని వారుంటే వసూలు చేయండి
- అసెంబ్లీలో చర్చ సందర్భంగా హరీష్ సవాల్

**హైదరాబాద్,డిసెంబర్21 :** పదవుల కోసం సీఎం రేవంత్ రెడ్డి పార్టీలు మారిండు తప్పు.. మేం అలాంటి పని చేయలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నాం.. దాంట్లో తప్పేముందని హరీశ్‌రావు ప్రశ్నించారు. శాసనసభలో విద్యుత్ రంగ పరిస్థితిపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. సిద్ధిపేట, గజ్వేల్, ఓల్డ్ సిటీ ప్రజలు కరెంట్ బిల్లులు కట్టలేదు. ఇక బీఆర్ఎస్

మిగతా 9లో..

# విద్యుత్ సంస్థపై ప్రభుత్వం శ్వేతపత్రం

- సభలో ప్రవేశ పెట్టిన డిప్యూటి సిఎం భట్టి
- విద్యుత్ రంగంలో మూడు అంశాలపై జ్యూడిషియల్ విచారణ
- సభలో ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి
- యాదాద్రి, భద్రాద్రి, ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలపై విచారణ



**హైదరాబాద్,డిసెంబర్21 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వరుసగా రెండోరోజు విద్యుత్ సంస్థపై ప్రభుత్వం వ్వేతపత్రం విడుదల చేసింది. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క దీనిని ప్రవేశ పెట్టగా సభలో వాడీవేడీ చర్చ సాగింది. విద్యుత్ రంగంపై ప్రభుత్వం స్వల్పకాలిక చర్చను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. 30 పేజీల శ్వేతపత్రాన్ని సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా, ఉత్పత్తి గురించి

మిగతా 9లో..

# దమ్ముంటే గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు చేపట్టండి

- ఇష్టం వచ్చినట్లు మాట్లాడం కాదు
- అసెంబ్లీలో విద్యుత్ చర్చలో కెటిఆర్ సవాల్




హైదరాబాద్,డిసెంబర్21 : దేశంలో గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రం సఫలమైందా..చెప్పాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ డిమాండ్ చేశారు. ఎక్కడా విజయవంతం అయిన దాఖలాలు లేవని అసెంబ్లీలో విద్యుత్ స్వల్పకాలిక చర్చ సందర్భంగా అన్నారు. నేదునూరులో గ్యాస్ అలాకేషన్ అయిందా..? ఆనాడు యూపీఏలో జైపాల్ రెడ్డి పెట్రోలియం శాఖ మంత్రిగా ఉండి, గ్యాస్ అలాకేషన్ చేయలేదు. గ్యాస్ అలొకేషన్ చేయలేదు కాబట్టి ఆ రెండు ప్రాజెక్టులు టేకాఫ్ కాలేదు. మీ ప్రభుత్వంలో

మిగతా 9లో..

# యధావిధిగా సింగరేణి ఎన్నికలు

### ప్రభుత్వ వినతిని తోసిపుచ్చిన హైకోర్టు




**హైదరాబాద్,డిసెంబర్21 :** సింగరేణి ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ధర్మాసనం తిరస్కరించింది. హైకోర్టు తీర్పుతో ఈనెల 27న సింగరేణి ఎన్నికలు యధావిధిగా జరుగనున్నాయి. సింగరేణి ఎన్నికలపై గురువారం హైకోర్టులోవిచారణ జరిగింది.సింగరేణి ఎన్నికలను వాయిదా వేయా లని హైకోర్టును ప్రభుత్వం కోరింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయినకారణంగా ఎన్నికలను డిసెంబర్ 27కు బదులు వచ్చే ఏడా ది మార్చ్‌లో నిర్వహించాలని ప్రభుత్వం కోరింది. ఇప్పటికే ఎన్నిక లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిప్యూటీ సొలిసిటర్ జనరల్ కోర్టుకు తెలిపారు.గతప్రభుత్వ హయంలో పలుమార్లు వాయిదా కో రినవైనాన్ని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఇక మళ్లీ వాయిదా వేయలేమని ధర్మాసనంతేల్చిచెప్పేసింది.అసెంబ్లీఎన్నికల ఫలి తాల తో సంబంధం లేకుండా సింగరేణి ఎన్నికలు నిర్వహిస్తామని గతం లోఅండర్ టేకింగ్ఇచ్చారు కదా హైకోర్టు ప్రశ్నించింది. సిం గరేణి ఎన్నికలు డిసెంబర్ 27నే నిర్వహించాలని హైకోర్టు స్పష్టం చేసింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
22-12-2023



## ఆరుగురు హత్యాకేసులో మొదటి మృతదేహం వెలికి తీత



టైమ్స్ ఆఫ్ వార్త బి మాక్లూర్.

మాక్లూర్ గ్రామానికి చెందిన పూన ప్రసాద్ ను, ఆయన కుటుంబాన్ని ఆస్తి కోసం అదేగ్రామానికి చెందిన మేడిద ప్రశాంత్ హత్య చేసిన సంఘటన పాఠకులకు తెలిసిందే. హంతకుడు మేడిద ప్రశాంత్, పూన ప్రసాద్, అతని భార్యను, కుమారుడు, కూతురిని, మరియు ఇద్దరు చెల్లెల్లను హతమార్చాడు. మృతుడు కూతురు మృతదేహం సౌన్ ఫుల్ దగ్గర లభించడముతో, మిగితా మృత దేహలకోసం పోలీసులు హంతకుడు మేడిద ప్రశాంత్ ను కస్టడీలోకి తీసుకొని విచారించగ, హతుడు అతనికి సహారించిన ఇద్దరు వ్యక్తులలో కలిసి, ప్రసాద్ మృత దేహన్ని మాక్లూర్ మండల మదన్ పల్లి గ్రామ శివారులో హత్య చేసి పాతిపెట్టినట్లు తెలిపారు.దీనితో గురువారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహన్ని బయటకు తీసి కుటుంబ సభ్యుల మధ్య పోస్ట్ మార్టం సంఘటన స్థలం లో జరిపారు.మిగిత శవాలకోసం చర్యలు చేపట్టి త్వరలో కనుకుంటామని పోలీసులు తెలిపారు.

## వాసవి క్లబ్ బోధన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్,వాసవి క్లబ్ బోధన్,వాసవి వనిత క్లబ్ బోధన్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణా రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాలలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఎక్కిలి రామకృష్ణ , వాసవి వనిత అధ్యక్షురాలు చింతల పద్మావతి ఆధ్వర్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు డిక్షనరీలు,జామెంట్రీ బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుహాసినిరెడ్డి,వాసవి క్లబ్ డిస్టిక్ వైస్ గవర్నర్ రాణి, ఆర్యవైశ్య సంఘ డివిజన్ ఇంచార్జ్ కంటాల రమేష్, వాసవి క్లబ్ సెక్రెటరీ నాగరాజు, కార్యదర్శి సోలాపూర్ వసు శ్రీ గారు క్లబ్ సభ్యులు అనిల్, కళాశాల స్కూల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 23న అలీసాగర్ ద్వారా సాగునీటి విడుదల



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నవీపేట్ మండలం కోస్లీ,ఎడపల్లి మండలంలోని అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా ఈనెల 23న సాగునీటిని విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ రెడ్డి ఓప్రకటనలో తెలిపారు.బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.వీటి ద్వారా నవీపేట్, రెంజల్, ఎడపల్లి, నిజామాబాద్ రూరల్, డిచ్పల్లి,మాక్లూర్ మండలాల్లోని సుమారు 46వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనున్నట్లు ఆయన తెలిపారు.

## జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు సాయి చరణ్, హిమ తేజ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయ స్థాయి వాలీబాల్ ఛాంపి యన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన పల్లపు సాయి చరణ్, కంభ హిమ తేజ ఎంపిక య్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల మహ బూబ్నగర్ జిల్లాలో జరిగిన అండర్ 14 రాష్ట్ర స్థాయి బాల బాలికల వాలీ బాల్ ఛాంపి యన్షిప్ లో మగ్గిడి జిల్లా పరి షత్ ఉన్నత పాఠ శాలలో చదువు తున్న వీరు ఇరువురు అద్భుత మైన ప్రతిభను ప్రద ర్శించారు. దీంతో రాష్ట్ర జట్టులో చోటు సాధించి ఈనెల 24 నుంచి 29 వరకు ఒరిస్సా రాష్ట్రం లోని భువ నేశ్వర్‌లో జరగనున్న జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ ఛాంపియన్షిప్ లో ప్రాతి నిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగీత రావు, వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్ మగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు హరిత,వ్యాయామ ఉపాధ్యా యుడు మధు, గ్రామ సర్పంచ్ సుమలత నర్సయ్య, వీడిసి సభ్యులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌ను అవహేళన చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



### ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీ. ఆర్. శివప్రసాద్

### బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ పై పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు రాజ్యసభ ఛైర్మన్ ను అవహేలన చేసే విధంగా వ్యవహరించిన తీరును నిరసిస్తూ నిఖిల్ సాయి చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బిఆర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ సస్పెన్షన్‌కు గురైన కొందరు ఎంపీలు పార్లమెంట్ గేటు వద్ద మాక్ పార్లమెంట్‌ను నిర్వహించి నిరసన తెలుపుతున్న సందర్భంలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ నా వెన్నుపూ నిటారుగా ఉంది, నేను చాలా పొడుగ్గా ఉన్నానంటూ' భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ్య ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానిస్తూ, మిమిక్రీ చేస్తూ అవహేలన చేయడం సిగ్గు చేటు అన్నారు. అక్కడ ప్రక్కనే ఉన్న రాహుల్ గాంధీ నవ్వుతూ ఈ సన్నివేశాన్ని ఫోన్ ద్వారా విడియో తీయడం చూస్తుంటే రాహుల్ గాంధీకి రాజకీయ పరిపక్వత ఎంత ఉందో తెలుస్తుందన్నారు. ఛైర్మెన్ స్థానంలో ఉన్న వ్యక్తిని అనుకరిస్తూ, మిమిక్రీ చేయడం దారుణం, చాలా సిగ్గుచేటు చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఉపరాష్ట్రపతిని అవమానించిన తీరును మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ చర్యను సహించబోమని, బిజెపి ప్రభుత్వం ప్రతి ఇష్యూ మీద మాట్లాడానికి సిద్దంగా ఉన్నపటికీ కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలు తమ తమ రాజకీయ మనుగడ కోసం చర్చ జరగకుండా అడ్డుకోవడం జరుగుతుందన్నారు. 2019 నుంచి ఇప్పటివరకు దాదాపుగా 600 నిమిషాలు సభ జరగకుండా అడ్డుకోవడం కీలకమైన బిల్లుకు అడ్డుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తారు అనేదాని ఇదే నిదర్శనం అన్నారు. ప్రతిపక్ష ఎంపీలు ఉపరాష్ట్రపతిని వెక్కిరించిన తీరు చూస్తుంటే భారత రాజ్యాంగాన్ని అవమానించినట్లు ఉందన్నారు. ప్రజా ప్రతినిధులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉంది కదా.. కానీ వ్యక్తిగతంగా దూషించడం తగ్గదని, హుందాగా తనంగా వ్యవహరించాలని సూచించారు. ఉపరాష్ట్రపతి హొదాను అవమానిస్తే సహించేది లేదన్నారు. ఇది జాట్ వర్గాన్ని, ఉపరాష్ట్రపతిని,రాజ్యాంగ వ్యవస్థకే, ప్రజాస్వామ్య దేవాలయానికి అవమానం అన్నారు. కాంగ్రెస్ నేతలు గిరిజనురాలైన రాష్ట్రపతిని గతంలో అవమానించారని, రైతు కుమారుడైన జాట్ వ్యక్తిని ఇప్పుడు అవమానించారన్నారు. రాహుల్ గాంధీ, కళ్యాణ్ బెనర్జీ తీరును మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ చర్యను సహించబోమని, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, దొంతుల రవి, భారత్ భూషణ్, ఇప్పాకయల కిషోర్, శిలా శ్రీనివాస్, గడ్డం రాజు, పుట్ట వీరేందర్, సుక్క మధు, ఆకుల శ్రీనివాస్, బాల కృష్ణ, సాయి పవార్, ఆశిష్. హరీష్ రెడ్డి, లక్ష్మణ్, ఇందల్వాయి కిషన్, అంబదాస్, సురేష్ బాబు, అల్ చాల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సర్కిల్ కబడ్డీలో నిజామాబాద్‌కు తృతీయ స్థానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

విద్యుత్ శాఖ క్రీడల్లో భాగంగా నిర్వ హించిన తెలంగాణ ట్రాన్స్కో అండ్ డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ కబడ్డీ ఛాంపి యన్షిప్ లో నిజామాబాద్ జట్టు తృతీయ స్థానం సాధించింది.ఈ నెల 18 నుంచి 20 వరకు ఖమ్మం జిల్లాలో జరిగిన తెలంగాణ ట్రాన్సకో,డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ కబడ్డీ, టెన్నిస్ టోర్నమెంట్లో నిజామాబాదు జట్టు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి కబడ్డీలో తృతీయ స్థానం దక్కించుకుంది.ఈ సందర్భంగా విద్యుత్ ప్రగతి భవన్లో ఏర్పాటు చేసిన అభినందన కార్య క్రమంలో నిజామాబాద్ ఆపరేషన్స్ ఎస్ ఈ ఆర్.రవీందర్ కబడ్డీ క్రీడాకారులను సన్మా నించారు. అదే విధంగా ముందు రోజుల్లో నిర్వహించే పోటీలలో నిజామాబాదు జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రమేష్ డీ ఈ, రాజశేఖర్ ఎస్ ఏ ఓ,ఏ ఏ ఓ గంగా రం,ఏడి రాజశేఖర్,జేఏఓ సురేష్,రామారావు మేనేజర్, ఉత్తమ్ కెప్టెన్,కిషన్, ప్రశాంత్, విజయ్, ఆనంద్, రఘువీర్, ప్రకాష్, చిరంజీవి, మహేష్, అశోక్, దిలీప్, గోపి కృష్ణ,ఏ.గోపి తదితరులు ఉన్నారు.

## నిత్యాన్నదానానికి దాతలు ముందుకు రావాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్,21 డిసెంబర్ బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు పల్లెంపాటి శివన్నారాయణ కోరారు.గురువారం అయ్యప్ప ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్గూూాబ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడారు. అన్నదానం చేయాలనుకునే దాతలు 51,000 రూపాయలు ఆలయ సేవాసమితి కి అందజేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అయ్యప్ప మాల ధారణ సమయంలో వారు కోరుకున్న రోజు అయ్యప్ప ఆలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత 13సంవత్సరాలుగా అయ్యప్ప ఆలయంలో అయ్యప్పా సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, వెంకటేశ్వర్ రావు, నాగభూషణ్, సందీప్ తదితరులు ఉన్నారు.

# అవసరమైన చోట మరమ్మతులు చేయించాలి





### సీ.ఎం.సీ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం డిచ్పల్లిలోని సీ.ఎం.సీ మెడికల్ కళాశాలను పరిశీలించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓట్ల లెక్కింపు, ఈవీఎం లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటికి ఈ కళాశాలలో అనువుగా ఉన్న గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు, కోరుట్ల, జగిత్యాల శాసనసభ సెగ్మెంట్లు నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉండడంతో ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని, మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో జరిగే పోలింగ్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు నిర్వహించాల్సి ఉన్నందున అందుకు అనుగుణంగా కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్ లు, రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి. యాదిరెడ్డి, అదనపు డీసీపీ ఎస్. జయరాం లతో కలిసి కలెక్టర్ పరిశీలన జరిపారు. ఇదివరకు 2019 పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సైతం సీ.ఎం.సీ కళాశాలలోనే నిర్వహించిన విషయం విది తమే. ఆ సమయంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగిన తీరుతెన్నుల గురించి కలెక్టర్ అధి కారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీ.ఎం.సీ కి భవన సముదాయానికి సంబంధించిన బ్లూ ప్రింట్ మ్యాప్ ను పరిశీలించి ప్రస్తుతం కౌంటింగ్ నిర్వహణకు ఏమేరకు అనువైన పరి స్థితులు ఉన్నాయన్నది పరిశీలించారు. ఈ భవన సముదాయం వినియోగంలో లేని కారణంగా అక్క డక్కడా నిర్వహణాపరమైన లోపాలు ఉండడాన్ని గమనించిన కలెక్టర్,అవ సరమైన చోట మర మ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి అవాంత రాలకు తావు లేకుండా కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా నిర్వహించేందుకు సీ.ఎం.సీ భవన సము దాయం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందా,లేదా అన్నది మరింత సమగ్రంగా పరిశీలన జర పాలని సూ చించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్, జిల్లా కార్మిక శాఖ అధి కారి యోహాన్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్,మెప్మా పీ.డీ రాజేందర్, కలెక్టరేట్ ఎన్నికల విభా గం అధి కారులు వేణు,పవన్,కోరుట్ల,జగిత్యాల నియోజకవర్గ కేంద్రాల అధికారులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోచంపాడు విద్యార్థులు రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లుగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఏ మనోహర్. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భూపతి. విజ్ఞాన రాజ్ .ఆల్మాస్ .మోహిత్. ఆకాష్.వరంగల్ జిల్లా తొర్రూర్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొంటారని తెలిపినారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
22-12-2023


# అంబటికి ప్రభుత్వ నామినేటెడ్ పదవి దక్కనుందా?



**భట్టి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు..**
**30 ఏళ్ళు గా చింతకాని మండలానికి దక్కని**
**ఖమ్మం గ్రేయిన్ మార్కెట్ చైర్మన్ పదవి..**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం పరిధిలోని నాగులవంచ గ్రామనికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావుకు మల్లు భట్టి విక్రమార్క నందిని ఆశీస్సులు ఉండటంతో జిల్లా నామినెటెడ్ పదవి దక్కుతుందని నాయకులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంబటి తన తండ్రి, తాతలు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగడంతో విద్యార్థి కాలం నుంచి కాంగ్రెస్‌లో చురుకైన పాత్రా పోషించారు. చిన్న వయసులోనే వార్డ్ మెంబర్‌గా గెలిచి గ్రామస్థుల మన్నాలని పొందారు 2003లో ఎంపీటీసీగా భారీ మెజారిటితో గెలుపొందారు. తరువాత మధిర బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడిగా గత 15 సంవత్సరాలుగా చింతకాని మండల కాంగ్రెస్ అద్యక్షుడిగా కొనసాగతూ భట్టి విక్రమార్క సూచనలతో కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న చింతకాని మండలంలో కాంగ్రెస్‌ని విస్తరించటంలో విశేషమైన కృషి చేశారు. చిన్న పెద్ద నాయకులని కలుపుకొని పోతు గత 10 సంవత్సరాలుగా తెరాస ప్రభుత్వం వైఫల్యాలు ఎండగడటంలో విజయం సాధించారు. నాయకులని సంఘటితం చేస్తూ గడిచిన 2009,2014,2018 అసెంబ్లీ ఎన్నికలలో మధిర నియొజకవర్గంలో చింతకాని మండలం నుంచే భట్టి విక్రమార్కకు తృథిక మెజారిటి సాధించటంలో సఫలమయ్యారు. గడిచిన 2023 అసెంబ్లీ ఎన్నికలలోను మండలం నుంచి భారీ మెజారిటి లభించింది. అదేవిధంగా తన సొంత గ్రామమైన నాగులవంచ లోను ప్రతి అసెంబ్లీ ఎన్నికలలో 1000 కి పైగ ఓట్ల మెజారిటి అందిస్తూ భట్టి విక్రమార్క విజయంలో కీలక భూమిక పోషిస్తున్నారు .2018 ఎన్నికలలో చింతకాని మండలం నుంచి వచ్చిన 3000పై చిలుకు మెజారిటి భట్టి విక్రమార్క విజయంలో మైలు రాయిగా నిలిచిపోయింది .గతంలో 2019 చింతకాని మండలంలో మెజారిటి ఎంపిటీసీ సీట్లు లేకపోయినప్పటికీ కాంగ్రెస్ సిపిఐ మద్దతుతో చింతకాని ఎంపీపీ కైవసం చేసుకుని తన రాజకీయ చాతుర్యం ప్రదర్శించారు. ఇటివల చింతకాని ఎంపీపీ కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు .గత 35 ఏళ్లగా నిజాయతీగా పార్టీలు మరకుండా నిబ్బత్తతో పార్టికి విశేషమైన సేవలు అందిస్తున్న అంబటి కి నామినెటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించి, కష్టపడినా నాయకులని ప్రోత్సహించాలని నాయకులు కార్యకర్తలు కోరుతున్నారు. ఖమ్మం గ్రేయిన్ మర్కెట్ పరిధిలో ఉండి , ఖమ్మంకి కూతవేటు దూరంలో ఉన్న పుర్తి గ్రామీణ వ్యవసాయ ఆధారిత చింతకాని మండలం నుంచి గత 30 సంవత్సలుగా గ్రేయిన్ మర్కెట్ కమిటి చైర్మన్‌కు ప్రాతినిధ్యం దక్కకుండా పోయింది. గత టీడీపీ కాంగ్రెస్, తెరాస ప్రభుత్వంలోనూ ఖమ్మం టౌన్, ఖమ్మం రురల్ వారికే మర్కెట్ చైర్మన్ ప్రాధాన్యత ఇచ్చిన నేపథ్యంలో ఈసారి రైతాంగ కుటుంబం నుంచి వచ్చి పార్టీ కొసం విశేష కృషి చేసిన చింతకాని మండలం వారికి ఈసారి అవకాశం ఇవాల్సిందిగా మండల రైతులు ,పార్టీ నాయకులు కార్యకర్తలు భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్,21 డిసెంబర్ ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్థిషించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు లయన్ అమర్ నాథ్ బాబు తెలిపారు. గురువారం బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసము అనే అంశం గురించి నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అమర్ నాథ్ బాబు మాట్లాడారు. ప్రతి విద్యార్థికి తనపై తనకు నమ్మకం ఉండాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధనలో అడ్డంకులు వచ్చిన వాటిని అదిగమించాలని పేర్కొన్నారు. కష్టమైన పనిని కూడా ఇష్టంతో చేస్తే సులభతరం అవుతుందని సూచించారు. పరీక్షలకు ప్రణాళికను సిద్ధం చేసుకుని దానికి అనుగుణంగా చదవడం ద్వారా మంచి ఉత్తీర్ణత సాధించవచ్చని సూచించారు.బాగా చదువుకొని పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎస్. కృష్ణమోహన్, ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 24 నుండి విక్షిత్ భారత్ సంకల్పయాత్ర ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఈనెల 24నుండి ఎడపల్లి మండలంలో విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభం కానున్నట్లు ఎడపల్లి ఎంపీడీఓ గోపాల కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. విక్షిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ప్రభుత్వ పథకాల అమలు, పథకాలపై అవగాహన చేకూర్చుటకు,అర్హులైన లబ్ధిదారుల నమోదుకు విక్షిత్ భారత్ సంకల్పయాత్ర వాహనం మండలంలో ప్రతీ రోజు రెండు గ్రామ పంచాయతీలలో పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈసంకల్పయాత్రలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

# జిల్లాలో ఎరువులు సరిపోయేంత నిల్వలు ఉన్నాయి

**ఎరువుల కొరత రాకుండా చూడాలి**
**నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలి**
**మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలో ఎరువుల కొరత రాకుండా సహకార సంఘాల వద్ద రైతులకు కావలిసినంత ఎరువు లు నిల్వలు వుండే విధంగా సొసైటీ కార్యదర్శులకు కఠినమైన సూచనలు ఇవ్వాలని, ఎరువుల నిల్వల విషయంలో గాని, రైతులకు ఎరువులను అందించే విషయంలో గాని ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సూచించారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్ నుంచి ఆయన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడ ఎరువుల కొరత ఏర్పడ్డ దానికి సహకార సంఘాల కార్యదర్శులు, జిల్లా అధికారులు బాధ్యత వహించల్సి వుంటుందని, కావున అధికారులు ఎరువుల కొరత రాకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా రైతులు తమకు అవసరం వున్నంత ఎరువులను తమవద్ద నిల్వ చేసుకోవాలని రైతులకు సుదర్శన్ రెడ్డి సూచించారు. జిల్లా అధికారులు, సహకార సంఘాల కార్యదర్శులు ఎరువుల కొరత రాకుండా, రాబోయే 15 రోజులు రైతులకు కావలిసినంత ఎరువులు నిల్వలు వుండే విధంగా అధికారులు చూసుకోవాలని సుదర్శన్ రెడ్డి సూచించారు

# రాష్ట్రస్థాయి స్టాఫ్‌బాల్ టోర్నీకి అబ్జర్వర్ గా గంగా మోహన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు మర్కంటి గంగ మోహన్ అబ్జర్వర్‌గా నియ మితుల య్యారు. ఈనెల 21 నుంచి 23 వరకు నిర్మల్ జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే 67వ అంతర్ పాఠశాలల అండర్ 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ఆయన పరి శీలకులుగా వ్యవ హరించనున్నారు.నిజామాబాద్ జిల్లా సాఫ్ట్బాల్ అసోసి యేషన్ ప్రధాన కార్య దర్శిగా వ్యవహరిస్తు డిచ్పల్లి మండలం మిట్టపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో వ్యాయామ ఉపా ధ్యాయునిగా పనిచేస్తున్న గంగా మోహన్ ను నిజామాబాద్ జిల్లా అంతర్ పాఠ శాలల క్రీడల నిర్వహణ కార్యదర్శి కె సంగీతరావు ఆయనకు నియామక పత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్బాల్ అసోసి యేషన్ సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్ పాల్గొన్నారు.

# యూనివర్సిటీలో హెల్త్ కేర్ సమస్యలు పరిష్కరించాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీలో హెల్త్ కేర్ సమస్యలు పరిష్కరించాలని యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకులు మోహిత్, శివసాయి, రవీందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉన్న హెల్త్ కేర్ ముందు యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో హెల్త్ కేర్ సెంటర్ నిత్యం తెరచి ఉండటం లేదని, స్టాఫ్ రావటం లేదని, అన్ని రకాల రోగాల మందులు లేవని, ఏదైన ఎమర్జెన్సీ వస్తే నిజామాబాద్ వెళ్లి చూయించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. అదేవిధంగా యూనివర్సిటీ హెల్త్ కేర్ లో రాత్రి వేలలో మెల్ నర్స్ ను ఉంచాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకుల, ఆకాష్, అక్షయ్, హన్మాండ్లు, గంగూలీ, నర్సింలు, యశ్వంత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటివరుణ్ రెడ్డిని కలిసిన

**తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ,**
**సీఐటీయు కంపెనీ నాయకత్వం.**



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

వరంగల్ విద్యుత్ భవన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డిని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ , సీ.ఐ.టీ.యూ అనుబంధ కంపెనీ కమిటీ తమ అభినందనలు తెలియజేసింది . ఈ సందర్భంగా వారికి సంపూర్ణంగా సహకరిస్తామని తెలియజేస్తూ కంపెనీ పరిధిలో ఉన్న పలు సమస్యలను పరిష్కారం చేయాలని కోరడం జరిగింది . సమస్యలు పరిష్కారంలో యూనియన్ సహకారం అందించనుందని తెలియజేసింది . ఎప్పుడైనా మీ సమస్యలు వినడానికి యాజమాన్యం సిద్ధమని వారు తెలియజేయడం జరిగింది. సిఎం డీ ని వివిధ జిల్లాల ప్రతినిధులు కంపెనీ నాయకత్వం కలిసి పూల బొకే అందజేయడం జరిగింది . వీరిలో అధ్యక్షులు ఆంజనేయులు , కార్యదర్శి ఎం.ప్రసాద్ , గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరాజు , గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి , కంపెనీ నాయకులు , కొలగాని రమేష్ , శ్రీనివాస్ , పూర్ణ , వెంకటేశ్వరరావు , కార్యదర్శి ఎల్. శ్రీనివాస్ , పూర్ణ , వర్మ , గంట శీను , గణేష్ , తిరుపతి , సీతారాములు , శివ తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ భద్రత ఇక సిఐఎస్‌ఎఫ్‌కు అప్పగింత

**ఇటీవలి ఘటనలతో ప్రభుత్వం నిర్ణయం**

**న్యూఢిల్లీ,డిసెంబర్21 :** పార్లమెంట్ భద్రతపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల పార్లమెంటులో భద్రతా వైఫల్యం చోటుచేసుకున్న క్రమంలో పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై కేంద్రం దృష్టి పెట్టింది. ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం.. పార్లమెంట్ భద్రత పర్యవేక్షణను ఢిల్లీ పోలీస్ విభాగం.. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సీఐఎస్‌ఎఫ్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకనుంచి ఇక నుంచి పార్లమెంటు భద్రతను సీఐఎస్‌ఎఫ్ పర్యవేక్షించనుంది. కాగా, పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన కేసులో నలుగురు నిందితులకు 15 రోజుల రిమాండ్‌ను ఢిల్లీ కోర్టు పొడిగించింది. శీతాకాల సమావేశాలు జరుగుతున్న సమయంలో పార్లమెంట్‌లో భారీ భద్రతా లోపం బయటపడిన విషయం తెలిసిందే. అరెస్టయిన నిందితుల్లో లోక్‌సభలోకి చొరబడిన మనోరంజన్, సాగర్ శర్మ, పార్లమెంటు వెలుపల పొగ డబ్బాలు ఉపయోగించిన అమోల్ షిండే, నీలం ఆజాద్‌లు ఉన్నారు. లలిత్ ఝా భద్రతా ఉల్లంఘనకు ప్రధాన సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. లలిత్‌తోపాటు అతనికి సాయం చేసిన మహేష్ కుమావత్‌ను కూడా ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# పార్కులలో పరిశుభ్రత పాటించాలి

**పార్కులను పరిశీలించిన మేయర్ నీతూ కిరణ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డివిజన్ ప్రజలకు సౌకర్యం ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన పార్కులలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని నగర మేయర్ నీతూ కిరణ్ సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. నగరంలోని 6వ డివిజన్ అమరుల పార్క్, న్యూ ఎన్జీవోస్ కాలనిలో ఏర్పాటు చేస్తున్న పంచతత్వ పార్కులను, 22వ డివిజన్ లోని బస్వా గార్డెన్ వెనకాల గల పార్కులను మేయర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. పార్కులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలనీ అన్నారు. పార్కులలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను పరిశీలించి ఉపయోగంలో లేని పరికరాలను త్వరితగతిన మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉల్లాసం ఉ ండటానికి ప్రతి ఒక డివిజన్ లో ఒక పార్క్ ఉండే విధంగా ప్రణాళికలు రచించి ఏర్పాటు చేశామని, అందులో పిల్లలు ఆదుకుండేందుకు వీలుగా అట వస్తువులను అందుబాటులో ఉ ంచామని అన్నారు. స్థానికంగా ఉన్న ప్రజలు పార్కులను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో స్థానిక కార్పొరేటర్ ఉమారాణి, మున్సిపల్ ఇంజినీర్ సల్మాన్ ఖాన్, సానిటరీ ఇన్స్పెక్టర్ నటరాజ్ గౌడ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టూడెంట్స్ ఫెస్టివల్




టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

బోధన్,21 డిసెంబర్:బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టూడెంట్స్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ కళా నైపుణ్యలను ప్రదర్శించారు.ముఖ్య అతిధులుగా బోధన్ ఆర్డీవో రాజాగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా విచ్చేసి విద్యార్థులు చేసిన నైపుణ్యలను వీక్షించారు.అనంతరం వారు మాట్లాడారు. మేము చదువుకున్న సమయంలో ఇప్పుడున్న సౌకర్యాలు ఉండేవి కావన్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు.విద్యార్థుల సృజ నాత్మకతను వెలుగులోకి తీసుకు వచ్చేందుకు స్టూడెంట్స్ ఫెస్టివల్ కార్యక్రమం ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు.ఇందుకు విద్యార్థుల తల్లి తండ్రులు కూడా తోడ్పాటును అందించాలని కోరారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి గొప్పతనాన్ని కీర్తిస్తూ మంచి క్రమ శిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజంలో గుర్తింపు పొంది తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.దేశ భవష్యత్తు తరగతి గదిలో నిర్ణ యించ బడుతుందని పేర్కొ న్నారు.దీనికి ఉపాధ్యాయ బృందం కృషి చేయాలన్నారు. ఇంత మంచి కార్య క్రమం ఏర్పాటు చేసిన కళాశాల బృందానికి అభినందనలు తెలిపారు.ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నిఖత్ కౌసర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, పిట్ల సత్యం, శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించ బడు ఎస్సీ. ఎస్టీ .బీసీ. మరియు జనరల్ గురుకుల పాఠశాలలో 2024 -25 విద్యా సంవత్సరం 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న పోచంపాడు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల బాలికలు ప్రధాన ఆచార్యులు జి.సుదర్శన్ గారు పత్రిక ప్రకటన తెలిపారు ఈనెల 18 నుండి జనవరి 6 వరకు 100 రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపినారు ఫిబ్రవరి 11వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు సమీప మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
22-12-2023


# విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్ నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం ప్రాథమికొన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. 5వ తరగతిని సందర్శించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. స్వయంగా కలెక్టర్ బోర్డుపై అక్షరాలు వ్రాసి, విద్యార్థులచే చదివించారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారి విద్యా ప్రమాణాలు పెరిగేలా కృషి చేయాలన్నారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రయివేటు స్కూళ్ళకు సంబంధించి బస్సులు వస్తున్నది అడిగి, ఉపాధ్యాయులు పాఠశాలలో నమోదులు పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన బోధన ఉంటుందని, ఇంగ్లీష్ మీడియంలో బోధన చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.



అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ పనుల పురోగతిని తనిఖీ చేశారు. మిగులు పనులు జనవరి మాసాంతం కల్లా పూర్తి చేసి, సబ్ సెంటర్ భవనాన్ని వినియోగంలోకి తేవాలన్నారు. అక్కడికి వచ్చిన ప్రజలతో హెల్త్ సబ్ సెంటర్ భవనం అందరికి అందుబాటులో ఉన్నది, ఏఎన్ఎం గ్రామంలో ఉంటున్నది, షుగర్, బీపీ లకు మందులు ఇస్తున్నది, సేవలు ఎలా ఇస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా ఇస్తున్న బీపీ, షుగర్ లకు మందులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రగతిని తనిఖీ చేశారు. 30 ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు, ఇప్పటికి 69 లక్షల మేర పూర్తయిన పనులకు చెల్లించినట్లు, ఇండ్ల నిర్మాణం పూర్తికి, సౌకర్యాల కల్పనకు సుమారు రూ. 1.14 కోట్లు అవసున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్యాధికారి డా. బి. మాలతి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, నేలకొండపల్లి ఎంపిడిఓ జమలా రెడ్డి, తహసీల్దార్ అనురాధ, మండల విద్యాధికారి రాములు, వైద్యాధికారి డా. గీత, ప్రధానోపాధ్యాయులు రవికిరణ్, అధికారులు తదితరులు ఉన్నారు.

## బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక, సాంకేతిక, అక్షరాస్యత సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం తుక్కోజి వాడి గ్రామంలో గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకు ఖాతాదారులకు సాంకేతిక, ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కల్పిస్తున్న సేవింగ్స్ బ్యాంకు ఖాతాదారులకు ప్రయోజనాలు, సామాజిక భద్రత పథకాలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, డిజిటల్ లావాదేవీలపై సదుపాయాలను సాంకేతిక పరిజ్ఞానంపై ఖాతాదారులకు వివరించారు. మొబైల్ బ్యాంకింగ్ సదుపాయం కలిగిన ఖాతాదారులు ఏ సమయంలోనైనా ఏ బ్యాంకు లోనైనా లావాదేవీలు జరుపుకోవచునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజమణి పీరయ్య, మేనేజర్ అశోక్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ బిక్షపతి, అకౌంటెంట్ జీడి హుస్నయ్య, ఉప సర్పంచ్ సంగరావ్, ఎంపీటీసీ రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు

## ఉస్మాన్ కుటుంబాన్ని పరామర్శించిన



టీపీసీ సిసభ్యులు కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్ వాడ నియోజకవర్గంలో నీ బాన్స్ వాడ మండల కేంద్రంలో బోర్లం క్యాంపు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఉస్మాన్ సతీమణి గురువారం చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న టీపీసిటీ సభ్యులు కాసుల బాలరాజ్ సూచన మేరకు గురువారం వారి కుటుంబాన్ని పరా మర్శించి ఆర్థిక సహాయం చేసిన కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్య క్షులు ఖలేఖ్, అయిన వెంట బాన్స్ వాడ మండల అధ్య క్షులు మంత్రి గణేష్, సీనియర్ నాయకులూ షాహబ్, మన్సూర్, తదితరులు ఉన్నారు.

## మెరుగైన సేవలు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



టైమ్స్ ఆఫ్ వార్త - నేలకొండపల్లి

మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్ నేలకొండపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు పరిశీలించారు. అటెండెంట్ వెయిటింగ్ హాల్, శవ పరీక్షా కేంద్రాలను వాడుకలోకి తేవాలన్నారు. రోజువారి ఓపి ఎంత మంది వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ రక్త పరీక్షలు చేస్తున్నది, రిపోర్టులు ఇస్తున్నది అడిగి తెలుసుకున్నారు. వార్డులు పరిశీలించారు. 24 గ్రామాల ప్రజలు ఆసుపత్రికి వస్తారని, ఆసుపత్రిని బలోపేతం చేయనున్నట్లు ఆయన అన్నారు. 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రస్తుతం ఒక రెగ్యులర్ వైద్యాధికారి ఉండగా, మరోకరు అవుట్ సోర్సింగ్ ఉన్నారని, త్వరలో అదనంగా ఇద్దరు డాక్టర్లను ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ప్రసవాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీడుకోవాలని ఆయన అన్నారు. అంతకుముందు కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, మన ఊరు- మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనుల పురోగతిని తనిఖీలు చేశారు. రూ. 37 లక్షల విద్యాశాఖ నిధులు, రూ. 30 లక్షల ఉపాధి హామీ నిధులతో మరమ్మత్తులు, ప్రహారిగోడ, కిచెన్ షెడ్, త్రాగునీటి పనులు, టాయిలెట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. మిగులు పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ రాములు, ఎంపిడిఓ జమలా రెడ్డి, తహసీల్దార్ అనురాధ, అధికారులు తదితరులు ఉన్నారు.

## తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది



జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తా

మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొర్రా సురేష్

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న రైతులు ఎవరు అధైర్యం చెందవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొర్రా సురేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గుర్రాయిగూడెం, బెండలపాడు, గ్రామాల్లో ఇటీవల మిచౌంగ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను మైనార్టీ సెల్ నాయకులు ఫజల్ బక్స్ రైతులతో కలిసి బొర్రా సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు పాడైన పంటను పూర్తి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పంటల నష్టంపై త్వరలోనే ఓ నిర్ణయం తీసుకోబోతుందన్నారు. రైతులు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా పాడైన ప్రతి పంటను నమోదు చేసుకొని ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ కార్యాలయం ముందు గాజిరెడ్డి పల్లి వాసుల ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం ముందు గాజిరెడ్డి పల్లి గ్రామస్థులను అటవీ శాఖ అధికారులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ ఎటువంటి నోటీసుసులు ఇవ్వకుండా మా గ్రామస్థులను ఆక్రమంగా అరెస్ట్ చేసి తీసుకొచ్చారని, ఇదే గ్రామంలో వేరే వారిపై కూడా కేసులు ఉన్నాయని, వారిని ఎందుకు అరెస్టు చెయ్యలేదని గ్రామస్థులు ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## మిల్లింగ్ రైస్ లక్ష్యాలను నెలాఖరు వరకు పూర్తి చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

భారత ఆహార సంస్థకు కేటాయించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను ఈ నెలాఖరులోగా వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సి.ఎం. ఆర్ లక్ష్యాలను పూర్తి చేయని మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లక్ష్యాలు పూర్తి చేయని 29 రైస్ మిల్లుల యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 50 శాతం లోపు మిల్లింగ్ లక్ష్యాలు ఉన్న యజమానులు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లు యజమానులు పోటీ తత్వం అలవర్చుకొని తమ లక్ష్యాలను పూర్తి చేయాలని పేర్కొన్నారు. మిల్లుల వారిగా సమీక్ష చేపట్టారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరపరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ అభిషేక్ సింగ్, సహాయ పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, డిప్యూటీ తహసిల్దారులు, రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## సొంత భూమిని త్యాగం చేసిన సర్పంచ్ భాగం శ్రీనివాసరావు

ఆక్రమణనకు గురైన డొంక రోడ్డు తిరిగి అందుబాటులోకి

ఇచ్చిన హామీ మేరకు తన సొంతపొలం భూ వితరణ చేసిన భాగం

ఏళ్ల తరబడి ఉన్న డొంకరోడ్డు అందుబాటులోకి

రావడంతో రైతుల హర్షం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని గోవిందపురం(ఏ)గ్రామంలో ఏళ్ల తరబడి ఉన్న డొంక రోడ్డు చెరువు అలుగునుండి దండుదారి ఆక్రమణ గురవడంతో చెరువు ఆయకట్టు పరిధిలోని రైతులు ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతూ ఉండేవారు. ఇదిలా ఉండగా తన ఎన్నికల హామీలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు డొంక రోడ్డును వెలుగులోకి తెచ్చేందుకు గత కొన్ని ఏళ్లుగా ప్రజలకూ అందుబాటులొ ఉంటూ నిరంతరం డొంక రోడ్డు కోసం మండల స్థాయి రెవెన్యూ అధికారులను కలుస్తూ పోరాటం చేసిన విషయం అందరికీ తెలిసిందే...ఇదే డొంక రోడ్డుపై గత రెండు రోజులుగా గ్రామంలో రైతులతో కలిసి ఆక్రమణ గురైన డొంక రోడ్డును వెలుగులోకి తేవడమే కాకుండా తన సొంత వ్యవసాయ భూమి నుంచి ఏడు సెంట్ల భూమిని డొంక రోడ్డుకు భూ వితరణ చేయడంతో సుమారు 295 మీటర్ల పొడవు గల డొంక రోడ్డు రైతులకు అందుబాటులోకి రానుంది. గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు చొరవ మండల ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల యొక్క చొరవతో తమకు గత కొన్ని ఏళ్లుగా ఇబ్బంద్ది పడుతున్న డొంక రోడ్డు అందుబాటులోకి రావడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డొంక రోడ్డు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉంది:గ్రామ రైతు పోటు భాస్కర్ రావు,శంకర్ రావు,బసవయ్య గత కొన్ని ఏళ్లుగా డొంక రోడ్డు ఆక్రమణకు గురవడంతో వ్యవసాయం పనులకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని గ్రామ రైతులు కావూరి శంకర్ రావు,పోటు భాస్కర్ రావు, వడ్డేబోయిన బసవయ్య తెలిపారు. వ్యవసాయ పనులకు యంత్రాలు తీసుకువెళ్లేందుకు ఆల్లపాడు మీదగా జాలముడి కాలువ ద్వారా వస్తూ తమ పనులు చేయడం జరిగిందని కానీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు తన ఎన్నికల్లో గ్రామ రైతులకి ఇచ్చిన మాట ప్రకారం డొంక రోడ్డు తిరిగి రైతులకు అందు బాటులోకి తీసుకురావడంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు.

## సిఎం రేవంత్ ఢిల్లీ పర్యటన రద్దు

**హైదరాబాద్,డిసెంబర్21 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన రద్దయింది. సీడబ్ల్యూసీ సమావేశాలలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ వెళ్లాల్సి ఉంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో గురువారం ఉదయం ముఖ్యమంత్రి సభకు వచ్చి ఆ తర్వాత మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కానీ ఇప్పుడు ఆ పర్యటన రద్దయింది. సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితుడిగా ఉన్న దామోదర రాజనర్సింహ, ప్రత్యేక ఇన్వైటీ వంశీచంద్ రెడ్డి ఈ సమావేశాలకు హాజరు కానున్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు జరగనున్న ఈ భేటీలో ఇటీవలి వివిధ రాష్ట్రాలలోని అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, రాబోయే లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాలపై చర్చించనున్నారని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ నుంచి రఘువీరారెడ్డి, పల్లంరాజు, కొప్పుల రాజు, సుబ్బరామిరెడ్డి పాల్గొననున్నారు.

## చిన్నారి చికిత్సకు ఎమ్మెల్యే ధన్పాల్ చేయూత

రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఓ పేద కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి మానవతా దృక్పథంతో స్పందించిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే వారికి సహాయం సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారు. నిజామాబాదు నగరం లోని గాజుల పేటకు చెందిన అన్వేష్ దంపుతులకు చెందిన చిన్న పాపకు కడుపులో పేగులు మడత బడతంతో చికిత్స కోసం సహాకారం అందించాలని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తాను కలసి పరిస్థితిని వివరించారు. దీనికి తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తన ట్రస్ట్ ద్వారా రూ. 25వేల అందచేశారు. ఇంకా ఏదైనా అవసరం ఉంటే నా ద్రుష్టికీ తీసుకొస్తే అండగా నిలబడుతా అని హామీ ఇచ్చారు. పేద ప్రజల సహాయార్థం ఎల్లప్పుడూ వెంట ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బాన్సువాడ ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో బాన్సువాడ నూతన కార్యవర్గాన్నిగురువారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కన్వీనర్ కృష్ణ మాట్లాడుతూ ఎబివిపి ప్రపంచంలోనే నెంబర్ వన్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా కొనసాగుతూ దేశంలో విద్యారంగ సమస్యల పైన అనునిత్యం పోరాటం చేస్తూ జాతీయ విద్యకై 1949 జులై 9న ప్రారంభించబడినటువంటి ఏబీవీపీ నేడు ఢిల్లీ నుంచి గల్లి వరకు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు బాన్సువాడ నగరంలో విద్యార్థి ఉద్యమాలకు విద్యారంగ సమస్యల పైన పోరాటం చేయడంలో ఎబివిపి పాత్ర కీలకమైందని వారన్నారు. బాన్సువాడ నూతన నగర కార్యదర్శిగా హనుతేజ్, నగర సంయుక్త కార్యదర్శిగా భాను ప్రకాష్, వివేకానంద జోనల్ ఇంచార్జీగా జస్వంత్, అంబేద్కర్ జోనల్ ఇంచార్జ్‌గా ఆనంద్‌లను నియమిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (22-12-23)FFF_times of varha main (13-2).qxd 12/22/2023 5:55 AM Page 5



# నిరుపేదలకు బట్టలు పంపిణీ

## చేసిన రెవరెండ్ ఫాదర్ రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

చంద్రుగొండ మండల కేంద్రంలోని అయ్యన్నపాలెం పరిశుద్ధ ఆరోగ్య మాత దేవాలయం (చర్చి) లో రెవరెండ్ ఫాదర్ కిన్నెర రమేష్ ఆధ్వర్యంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో చంద్రుగొండ, మంగయ్య బంజర, అయ్యన్నపాలెం, మద్దుకూరు, బూరుగు గూడెం, గ్రామాలకు చెందిన క్రైస్తవులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 250 మంది వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, ఫ్రెండ్స్ సహకారంతో దుస్తులు పంపిణీ చేశారు ఈ దుస్తులను స్థానిక పోలీసులు, సెయింట్ జోసెఫ్ సుపీరియల్ సిస్టర్ ప్రిస్కా , చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఫాదర్ రమేష్ మాట్లాడుతూ.. 2017 నుంచి సుమారు ఏడు సంవత్సరాలుగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పండుగ అంటే కొందరిదే కాదని. అందరూ సంతోషంగా చేసుకోవాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పరులతో సోదర భావంతో ఉంటూ మానవసేవే మాధవసేవగా సేవ చేయాలన్నారు. తోటి వారు ఆపదలో ఉంటే వారిని ఆదుకోవడమే మానవ ధర్మం అన్నారు. అనంతరం అందరు కలిసి భారీ కేకును కోసి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి, చర్చి కమిటీ సభ్యులు చాపలమడుగు వెంకన్న,





చాపలమడుగు ప్రసాద్, చాపలమడుగు లాలయ్య, నారపోగు మధు, కొండ్రు కుమారు, నారపోగు ప్రభాకర్, చాపల మడుగు లక్ష్మణరావు, చాపల మడుగు బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## మాజీ స్పీకర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని వర్ని, రుద్రూరు, కోటగిరి, పోతంగల్, మోస్రా, చందూరు మండలాలకు చెందిన 206 కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు గురువారం అందజేసిన మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి, అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. రుద్రూరు మండల కేంద్రం లోని శశిరేఖ గార్డెన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోదన్ ఆర్డిఓ రాజా గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు భాగస్వాములయ్యారు. ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ...నన్ను శాసనసభ్యునిగా గెలిపించిన మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. 1994 నుండి ఇప్పటి వరకు గత ముప్పై సంవత్సరాలలో కేవలం అయిదు సంవత్సరాలు శాసనసభ్యునిగా లేను. మిగిలిన 25 సంవత్సరాలు మీ సేవలో శాసనసభ్యునిగా, మంత్రిగా, శాసన సభాపతిగా ఉన్నాను. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజం, మనం చేసిన పనులే శాశ్వతం. జీవితంలో నేను ఎప్పుడూ తప్పు చేయలేదు. నిజాయితీగా ఉంటాను. మనం చేసిన పనులు వందేళ్లు ఉండాలని నేను నిక్కచ్చిగా ఉంటాను. కొంతమంది కోసం నేను మారలేను. మంచి కోసం కఠినంగా ఉ ండడంలో తప్పు లేదు. బాన్సువాడ నియోజకవర్గంలో గత సెప్టెంబర్ వరకు 15,000 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశాం. వీటి విలువ సుమారు రూ. 130 కోట్ల రూపాయలు. ఎన్నికలకు ముందు గ్రామాలలో ప్రజలు అడిగిన అన్ని వసతులకు నిధులను మంజూరు చేశాను. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు పెద్ద ఎత్తున నిర్మించుకున్నాం. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్సిడీ ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి ఇంకా విధివిధానాలు ఖరారు కాలేదు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ 6 ముఖ్యమైన హామీలను ఇచ్చింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నారు. అయితే బస్సులలో సామర్థ్యానికి మించి 150 మందికి పైగా ప్రయాణికులు ఎక్కుతున్నారు. బస్సుల టైర్లు పలిగిపోతున్నాయి. నేను ఈరోజు గమనిస్తే ఒక మహిళ డ్రైవర్ సీటు వైపు నుండి బస్సులోకి ఎక్కుతుంది. ఇది ప్రమాదకరం. కిందపడితే ప్రాణాపాయం కలుగుతుంది. ప్రయాణికుల రద్ధికి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. రూ. 500 లకే గ్యాస్ సిలెండర్ అన్నారు, ఇంకా మొదలు కాలేదు. ఎకరాకు రూ. 15,000 రైతు బంధు ఇస్తామన్నారు. రూ. 10,000 ఇస్తున్నారు, అదికూడా అందరికీ అందలేదు. వరి ధాన్యంపై క్వింటాకు రూ. 500 బోనస్ అన్నారు, ప్రస్తుతం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ధాన్యం కొనుగోళ్ళు జరుగుతున్నాయి. బోనస్ ఇస్తున్న సమాచారం లేదు. 200 యూనిట్ల వరకు కరంటు ఫ్రీ అని హామీ ఇచ్చారు. ఇంకా మొదలవలేదు. ఇ ందిరమ్మ ఇల్లు అన్నారు. ఇంకా లేదు. వ్యవసాయ కూలీలకు రూ. 12,000 అని హామీ ఇచ్చారు. మొదలు కాలేదు. పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు, ఇంకా పెంచలేదు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకంలో లక్షా నూటపదహార్లతో పాటుగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇస్తారో లేక పథకానికి తూటు పెడతారో తెలియదు. నిరుద్యోగులకు రూ. 3000 జీవనభృతి అన్నారు. ఇప్పుడు ఉ పముఖ్యమంత్రి నేను అనలేదని తప్పించుకుంటున్నాడు. వారి నాయకురాలు ప్రియాంక గాంధీ మాట్లాడిన రికార్డులు ఉన్నాయి. ఈ హామీలను అమలు చేసి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. నియోజకవర్గ శాసనసభ్యునిగా నాది రాజ్యాంగ బద్ధమైన పదవి. ప్రభుత్వాలు మారినా పద్ధతులు మారవు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు భయపడాల్సిన అవసరం లేదు. మీరు ధైర్యంగా ఉండి పనులు చేసుకోండి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే రాజ్యాంగాన్ని అనుసరించి పనిచేయాలి. ప్రజా అవసరాలకు అనుగుణంగా శాసనసభలో చర్చలు జరగాలి. అంతేకాని విమర్శలు చేసుకోకూడదు, తిట్టుకోకూడదు, చర్చ పక్కదారి పట్టకూడదు. బయూటిఫుల్ సీనియర్ సభ్యులు నూతన సభ్యులకు ఆదర్శంగా ఉండాలి అని తెలియజేశారు. స్థానిక బారస ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృష్ణా రావు క్యాంపు కార్యాలయంలో ఘనంగా క్రిష్ణమస్ వేడుకలు..

## సుమారు 200 మంది పాస్టర్లకు సొంత నిధులతో దుస్తువులను పంపిణి చేసిన కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో పలువురు పాస్టర్ల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చేతులమీదుగా దుస్తువులను పంపిణీ చేశారు. సుమారు 200 మంది పాస్టర్లకు సొంత నిధులతో దుస్తువులను అందజేశారు. క్రిస్టియన్ మైనారిటీలకు పవిత్రమైన క్రిస్మస్ వేడుకలను అందరూ సుఖ సంతోషాల తో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిహా గౌసుద్ధిన్, ముద్దం నరసింగ్ యాదవ్, డేవిడ్, రత్నం, పాస్టర్లు పాల్గొన్నారు...

# ఘనంగా ఆల్విన్ కాలనీ డివిజన్‌లో సెమీ క్రిష్ణమస్ వేడుకలు..

## పాస్టర్లకు, చర్చ్ సభ్యులకు నూతన వస్త్రాలను పంపిణి చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని శంశిగుడా ఆదర్శ్ నగర్ లో గ్లోరియస్ ప్రార్ధన మందిరం బుధవారం రాత్రి నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి, ఏసుక్రీస్తు గొప్పతనం గురించి ప్రసంగించి, అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పాస్టర్లకు, చర్చ్ సభ్యులకు అందించిన నూతన వస్త్రాలను కార్పొరేటర్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ పి.ఇస్రాయిల్, ఎమ్. రాజు, ఎమ్.ఎమ్. సురేష్ కుమార్, ఎమ్. సత్యరాజు, ఎమ్ శ్యామ్ జాషువా, సి.ఎచ్ ఫిలిప్, నాగభూషణం, ఎమ్. దేవదాస్, యు.ముకేశ్, జి.సుమన్, సుశీల్ పాల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, చర్చ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా సెయింట్ మైఖేల్స్ స్కూల్‌లో అన్యువల్ ఫెస్ట్ వేడుకలు..

## వైవిధ్యాన్ని జరుపుకోవడానికి సెయింట్ మైఖేల్స్ స్కూల్ మెలాంజ్ ఈవెంట్ను నిర్వహిస్తుంది...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి





సెయింట్ మైఖేల్స్ స్కూల్ డిసెంబర్ 20, 21 తేదీలలో చాలా అద్భుతంగా కనబరిచారు. వారు మెలాంగే : ఎ జర్నీ త్రూ ది కల్చరల్ టేప్ట్రీ ఆఫ్ ఇండియా అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమం భారతదేశంలోని వివిధ సంస్కృతులను ఎలా జరుపుకుంటారు, అవి ఎంత అందంగా ఉన్నాయో చూపించడం గురించి. వింగ్ కమాండర్ ప్రకాష్ సూర్యవంశీ రెండవ రోజు కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి చాలా విషయాలను వీక్షించడం వల్ల ఈ కార్యక్రమంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారు. వారు మహారాష్ట్ర, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, రాజస్థాన్, గోవా, కాశ్మీర్, బెంగాల్ వంటి రాష్ట్రాల సాంప్రదాయ సంగీతాన్ని ఆలపించడం జరిగింది. అది విన్నవారు భారతదేశపు వివిధ రాష్ట్రాల సంస్కృతి ఇంత గొప్పగా ఉందన్న విషయాన్ని తెలుసుకున్నారు. సెయింట్ మైఖేల్స్ విద్యార్థులు నృత్యాలు, నాటకాలు ,కవిత్వ పఠనాలు వంటి ప్రత్యేక ప్రదర్శనలు కూడా చేశారు. ఈ ప్రదర్శనలు చాలా సంవత్సరాలుగా భారతదేశ సంస్కృతి ఎలా మారిందో, దాని ప్రజలు ఎంత గర్వంగా, ఉద్వేగభరితంగా ఉన్నారో చూపించాయి. ఈ కార్యక్రమం భారతదేశంలోని విభిన్న సంప్రదాయాలు, కళలకు పెద్ద వేడుక. ఇది దేశం యొక్క అందమైన వైవిధ్యాన్ని చూడటానికి, అభినందించడానికి ప్రతి ఒక్కరికీ సహాయపడింది. ప్రతి ఒక్కరూ భారతదేశ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం గురించి తెలుసుకుని ఆస్వాదించగల మెలాంజ్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సెయింట్ మైఖేల్స్ స్కూల్ ఒకే వేదికపై భారతదేశపు వివిధ రాష్ట్రాల సంస్కృతి యొక్క గొప్పతనాన్ని కనులకు కట్టినట్టుగా చూపించడం జరిగిందని ఆ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురి అయ్యారని చెప్పగానే చెప్పవచ్చు....

# వీరభద్ర నగర్ లో ఏర్పాటు చేస్తున్న బార్ లైసెన్స్ వెంటనే రద్దు చేయాలి

## హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




కాలనీవాసులు రాకపోకలు కొనసాగించే ప్రధాన మార్గాల్లో బార్స్ వైన్స్ లు ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే బార్లు వైన్స్ ల లైసెన్సులు రద్దు చేయాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న వీరభద్ర నగర్ కాలనీ లో ఉన్న హాస్పటల్ ప్రక్కన బార్ ఏర్పాటు చేయడానికి ఖండిస్తూ బార్ ఎదుట కాలనీవాసుల మద్దతు తో బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి బయటాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ వీరభద్ర నగర్ కాలనీ కి నాలుగు వైపులా రోడ్డు మార్గాలు ఉండగా ప్రతి మార్గంలోనూ వైన్స్ మరియు బార్లు ఉండడంతో మందుబాబులు మద్యం సేవించి చిందులు వేస్తూ నానా హంగామా చేస్తుండడంతో కాలనీలోని మహిళలు చిన్నారులు వృద్ధులు ఇళ్ల నుండి బయటకు రావడానికి జంకుతున్నారన్నారు. మద్యం సేవించిన మందుబాబులు రోడ్డు ప్రక్కనే మద్యం ఖాళీ బాటిల్లు పడేయడం, రోడ్డు ప్రక్కనే మూత్ర విసర్జన చేస్తుండడంతోపాటు మద్యం మత్తులో మందుబాబులు గొడవలకు దిగుతుండడంతో మహిళలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఈ కాలనీలో బయట నుండి వచ్చిన కొందరు వ్యక్తులు మత్తు పదార్థాలను సైతం తీసుకుంటున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హాస్పటల్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న బార్ లైసెన్స్ వెంటనే రద్దు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అజయ్, స్వామి గౌడ్, విజయ్ కుమార్, శ్రీధర్,బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు పారందా మహేష్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, ఎర్రవెల్లి సత్యనారాయణ, గంగని శ్రీను, పస్పరి వెంకటేష్, జనార్ధన్, శ్రీధర్, మధు, బాలు నాయక్, శంకర్ నాయక్, అరుణ్, ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో గుడిసెలు కోల్పోతున్న వారికి పునరావాసం కల్పిస్తాం

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా హయత్ నగర్ రేడియో స్టేషన్ ప్రధాన రహదారిపై గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న వారి కొన్ని గుడిసెలు తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అట్టి ప్రదేశంలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు గుడిసెవాసులు మాట్లాడుతూ గత భారస ప్రభుత్వం నందు మాకు రక్షణ ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. అకస్మాత్తుగా వెళ్ళాలి అంటే మేము ఎక్కడికి వెళ్ళాలి అని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మీరందరు ఆటోనగర్ క్రీడా గోడను అనుకోని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో మీరు కరెంటు, మూత్రశాలలు లేకుండా జీవనం సాగించడం జరిగింది. పలుమార్లు దొంగ కరెంటు అని అధికారులు మీ మీద కేసులు పెట్టిన నేనే దగ్గరుండి అధికారులచే మాట్లాడి మీ మీద కేసులు లేకుండా మాట్లాడడం జరిగింది అని తెలిపారు. దానిలో బాగంగా అట్టి ప్రదేశం నందు అంతర్జాతీయ బస్ టెర్మినల్ ప్రతిపాదనలో బాగంగా మిమ్మల్ని అక్కడ నుంచి తరలించి హయత్ నగర్ రేడియో స్టేషన్ దగ్గరకు తరలించడం జరిగింది అని తెలిపారు. మీకు కరెంటు మీటర్లు ఇప్పించడమే కాకుండా మంచినీరు, డ్రైనేజీ, మూత్రశాలలు, స్ట్రీట్ లైట్స్, విధి వ్యాపారుల లైసెన్స్ తదితర సౌకర్యాలు కల్పించడం జరిగింది అని తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా మీ యొక్క గుడిసెలు తొలగించాలని అధికారులు తెలిపిన నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారిచే రెండు సార్లు మీటింగ్ ఎర్పాటు చేయడం జరిగిందని,అనివార్య కారణాల వల్ల అట్టి మీటింగ్ వాయిదా పడింది అని తెలిపారు. మరోసారి కలెక్టర్‌చే మాట్లాడి మరొక్కచోట పునరావాసం కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. కావున ప్రభుత్వం పేదవారికి అండగా నిలవాలని సుధీర్ రెడ్డి కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 22-12-2023


# రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



రెవిన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, రిజిస్ట్రేషన్స్, భూసేకరణ, బల్క్ సమస్యలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవిన్యూ సంబంధ దరఖాస్తులపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ధరణి కి సంబంధించి, టీఎం-33 ద్వారా వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ వున్న వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. జిఎల్ఎం సక్సేషన్, మ్యుట ేషన్ ల దరఖాస్తుల ఫైళ్లు వెంటనే సమర్పించాలన్నారు. ఫైళ్లను సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో భద్రపరచాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ వేగం చేయాలన్నారు. పోస్ట్ అవార్డ్ పనులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. స్ట్రక్చర్ లకు చెల్లింపులు పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ లకు సబంధించి స్లాట్ లు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. దరఖాస్తుదారులకు సమయం ఇచ్చి, దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. గుర్తించిన బల్క్ సమస్యలకు సంబంధించి చర్యలు వేగం చేయాలన్నారు. సర్వే, విచారణలు త్వరితగతిన పూర్తి చేసి, అర్హులకు పట్టాల జారికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలకు స్థల సేకరణలు పూర్తి చేయాలన్నారు. వేర్ హౌ జింగ్ గోడౌన్ల కొరకు ఒక్కో డివిజన్ లో 50 ఎకరాల చొప్పున భూ సేకరణ చేయాలన్నారు. ఎమ్మెల్యే పాయింట్ ల కొరకు ప్రతి మండలంలో 2 ఎకరాల భూమిని గుర్తించి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల పై తీసుకున్న చర్యల నివేదిక సమర్పించాలన్నారు. జీవో 59 లో తిరస్కరణకు గురైన దరఖాస్తులకు సంబంధించి, స్థలాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

మీ సేవ దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎప్పటి కప్పుడు దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 1,209 డొంకలు ఉన్నట్లు, ఇందులో 69 డొంకలు ఆక్రమణ కు గురయినట్లు ఆయన తెలిపారు. సర్వే చేపట్టి, డొం కల్లో ఆక్రమణలు తొలగించి, ఉపాధి హామీ క్రింద రహదారుల ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేయాలన్నారు. చెక్కులు సిద్ధం ఉన్నచోట పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు. కోర్ట్ కేసుల విషయంలో టైం బాండ్, డైరెక్షన్ల పై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహా య కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో లు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, మండల తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేషనల్ జనరల్ సెక్రటరీ మురళీధర్ రావును కలసిన బీజేపీ యువజన కార్యకర్తలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ పార్టీ యువజన కార్యకర్తలు, బీజేపీ నేషనల్ జనరల్ సెక్రటరీ మురళీధర్ రావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులపై, రానున్న పార్లమెంట్ ఎలెక్షన్స్లో పార్టీ విజయావకాశాలపై ఆయన దిశానిర్దేశం చేయడం జరిగింది. ఎర్ర దీపక్ గౌడ్, ముద్దాపురం మణి శంకర్ గౌడ్,చిన్నబాగుల సాయికుమార్, కల్యాణ్, చేతన్, వినయ్ వెంకట్, వినయ్, రాకేష్, నవీన్, అభి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**శుభాకాంక్షలు తెలియ జేసిన ముఖ్య అతిది సాక్షి ఫైనాన్సియల్ డైరెక్టర్ వై వీ ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి:



కూకట్ పల్లి నియోజకవర్గం కె.పి.హెచ్.బి రమ్య గ్రౌండ్స్ నందు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కూకట్పల్లి బాలాజీ నగర్ లో వైస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం బాలాజీనగర్ నుండి రమ్య గ్రౌండ్ వరకు వైస్సార్సీపీ అభిమానులు సీఎం వైఎస్ జగన్ అభిమానులు భారీగా బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సాక్షి ఫైనాన్సియల్ డైరెక్టర్ వై వీ ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, నటుడు కృష్ణుడు పాల్గొన్నారు. అనంతరం 50 కే.జి ల కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో సంక్షేమ పథకాల విప్లవాన్ని జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చారని అన్నారు. అంతే కాకుండా ఏదైనా మాట ఇస్తే తూచా తప్పకుండ చేసే వరకు ఎంతటి కష్టమైన చేసి చూపే గొప్ప వ్యక్తి జగన్ అని కొనియాడారు. ప్రజలకు మంచి చెయ్యాలనే ఉదేశంతోనే రాష్ట్రము లో అనేక సంక్షేమ పాథాలు ప్రవేశ పెట్టి ప్రజల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న జననేత జగన్, తండ్రి వై ఎస్ ఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఒక్క ఆలోచన విధానంతో ప్రజలకు సేవ చెయ్యాలనేదే ఆయన లక్ష్యం అని కొనియాడారు.

**రక్తదన శిబిరాన్ని ఏర్పాటు**

వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ తలసేమియా అండ్ సిక్ల్ సెల్ సొసైటీ అద్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు అభిమానులు రక్త దానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం లో సుమారు 250 మందికి పైగా అభిమానులు, నాయకులు రక్తదానం చేశారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదానం చెయ్యడం చాల సంతోషంగా ఉందన్నారు. అనంతరం 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బండి మధుసూదన్ రెడ్డి, జిఎల్ఎన్ రెడ్డి, గాలి రెడ్డి, శేషసేన రెడ్డి, ఐస్ క్రీం వెంకట్ రెడ్డి, సుబ్బారెడ్డి, సురేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లేష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వై యస్ ఆర్ అభిమాన సంఘం వారు నిర్వహించారు. కార్యక్రమం లో దామోదర్ రెడ్డి, తులసి రెడ్డి, ఆర్ వి నాయుడు, వై ఎస్ జగన్, వై.ఎస్.ఆర్ అభిమానులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జెఎన్‌టియూ యూనివర్సిటీలో అల్యూమిని నూతన కార్యాలయం ప్రారంభం

**యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జె ఎన్ టి యూ యూనివర్సిటీ ఆవరణలో అల్యూమిని నూతన కార్యాలయం యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. డిసెంబర్ నెల లో 22/23జరిగే పూర్వవిద్యార్థుల సదస్సు కోసం పలు దేశాలనుండి వచ్చే వారికి దేశం నలు మూలనుండి వచ్చే వారికి వారి వారి అవసరాలు తీర్చే విధానం తాత్కాలిక భవనం ఏర్పాటు చేశారు ఇక్కడ యూనివర్సిటీ కి చెందిన ఉన్నత అధికారులు యూనివర్సిటీ లో చదువు తున్న విద్యార్థులు వాలంటిర్స్ గా నియామకం చేశారు. అల్యూమిడైరెక్ట్ డాక్టర్ జె . సురేష్ కుమార్ ఈ సందర్భంగా వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ వివిధ డిపార్ట్మెంట్ ల ప్రొఫెసర్స్ పిఆర్ఓ, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ రిజిస్టర్ రెక్టర్, అల్యూమినిడైరెక్ట్ సురేష్ కుమార్, తార కళ్యాణి ప్రతి ఒక్కరు కూడా యూనివర్సిటీ లో జరిగే ఓ గొప్ప పూర్వ విద్యార్థులు సదస్సు కు అన్ని ఏర్పాటు చేసామన్నారు. రెండు రోజుల పాటు అందరు కూడా అంకిత భావం తో వచ్చే అతిథు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసి యూనివర్సిటీ కి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యాలయం కొద్ది కాలం మాత్రం మే అని అల్యూమిని అసోసి యేషన్ వారు ఎప్పటికి అందుబాటులో ఉండే కొత్త భవనం నిర్మాణం చేయనున్నారన్నారు. ఆధునిక సౌకర్యాలతో అప్డేట్ సాంకేతిక పరిజ్ఞానంతో దాన్ని నిర్మాణం చేయడం కోసం ప్రణాళిక సిద్ధం చేసాం అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ మంజూరు హుసేన్ రెక్టర్ డాక్టర్ గోవర్ధన్ యూనివర్సిటీ అధి కారులు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ జీవీ నర్సింహా రెడ్డి పలు డిపార్ట్మెంట్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ వర్ధన్నపేట తాలూకా కమిటీ ఎన్నిక





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ వర్ధన్నపేట తాలూకా యూనిట్ ఎన్నికలు వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా గురువారం వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి అటు ప్రభుత్వానికి, ఇటు సంఘానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వర్ధన్నపేట తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా దేవేందర్, కార్యదర్శిగా రవికుమార్, కోశాధికారిగా విజేందర్, ఉపాధ్యక్షులుగా మత్యాస్ రెడ్డి, అమరావతి, చక్ర బహదూర్, శరత్, సంయుక్త కార్యదర్శిగా మహేందర్, సుమన్మిత్ర, అనిల్, లిఖిత, శ్రీనివాస్ ప్రచార కార్యదర్శిగా హుస్సేన్, సాయిరాం కార్యవర్గ సభ్యులుగా సలావుద్దీన్, ఐలయ్య, లక్ష్మయ్య, సుమన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు గద్దల రాజు, సంయుక్త కార్యదర్శులు పోలసాని దుర్గారావు, శంకేసి రాజేష్, పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు రఘు, కార్యదర్శి సదానందం, రామారావు, సురేష్, జ్యోతిలతా, స్వర్ణ, స్వప్న, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వయోజనులు అందరూ ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

**డిప్యూటీ తహసీల్దార్ షాహిని బేగం**

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



18 సంవత్సరాలు నిండిన వారందరూ కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవాలని నాగారం మండల డిప్యూటీ తహసీల్దార్ షాహిని బేగం అని అన్నారు. గురువారం నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీఎల్ఓ, సూపర్వైజర్లకు నాగారం మండల శిక్షణ అధికారులు కే. అశోక్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డిల చే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1-1-2024 తేదీ వరకు 18 సంవత్సరాల నిండిన వారందరూ ఓటు నమోదుకు అర్హులని, ఫారం -6, ఫారం-7, ఫారం-8 , ఎస్ఎస్ఆర్ 2024 పై శిక్షణ నిర్వహించి, బూత్ స్థాయి అధికారులకు పరీక్ష నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ అసిస్టెంట్ ఉప్పలయ్య ,ఏఆర్ఐ బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో పెట్రేగిన ఉగ్రవాదులు

**జవాన్ల ట్రక్కులు లక్ష్యంగా కాల్పులు**

**కాల్పుల్లో ముగ్గురు జవాన్ల మృతి**

**న్యూఢిల్లీ,డిసెంబర్21:** జమ్మూకశ్మీర్‌లో జవాన్లు వెళ్తున్న ఆర్మీ ట్రక్కులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు జవాన్లు మృతి చెందగా, మరో ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. పూంచ్ జిల్లాలోని బూఫ్లియాజ్ ఏరియాలో ఉగ్రవాదులు తలదాచుకున్నారన్న పక్కా సమాచారంతో నిన్న రాత్రి నుంచి బలగాలు ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో సావ్నీ ఏరియాలోని రాజౌరీ ధనమండి సూరన్‌కోటే రహదారిపై గురువారం మధ్యాహ్నం 3:45 గంటలకు ఆర్మీ ట్రక్కులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. గతరాత్రి నుంచి బూఫ్లియాజ్ ఏరియాలో ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. ఈ క్రమంలోనే అక్కడికి రెండు ఆర్మీ ట్రక్కుల్లో బలగాలను తీసుకెళ్తున్నారు. దీంతో ఆర్మీ ట్రక్కులను గమనించిన ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. ఇక ఇరు వర్గాల మధ్య భీకర కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పులతో అదనపు బలగాలను ఆ ప్రాంతానికి పోలీసులు చేర్చారు. పూంచ్ జిల్లాలోని ఆర్మ్‌డ్ పోలీసు యూనిట్‌లోని కంపౌండ్‌లో నిన్న రాత్రి పేలుళ్లు సంభవించాయి. వాహనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. దీంతో అక్కడ ఉగ్రవాదులు ఉన్నారన్న సమాచారం మేరకు ఆపరేషన్ కొనసాగుతోంది.

## 22న దేశవ్యాప్తంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

ఇటీవల పార్లమెంటు లో జరిగిన పొగ బాంబు ఘటన పై ఉభయ పార్లమెంటులో చర్చించాలని కోరినందుకు నిర్దాక్షిణ్యంగా 141 మంది పార్లమెంటు సభ్యులను పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయడం సరికాదని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్‌కుమార్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి యొక్క అసహనం, నియంతృత్వ పోకడలు తాము అమలు చేస్తున్న కార్పొరేట్ సంపన్న వర్గాల ప్రయోజనం కోసం పాసిస్టు చట్టాలను తయారు చేస్తూ విపక్షం గొంతు నొక్కుతున్న విధానానికి వ్యతిరేకంగా డిసెంబర్ 22న దేశ వ్యాప్తంగా జరుగుతున్న నిరసన ప్రజా ఆందోళన కార్యక్రమాల్లో ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు పాల్గొనీ నియంత్రత్వ పోకడులు వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.

## శ్వేత పత్రాలతో గెలక్కుంటున్నారు: దానం

**హైదరాబాద్,డిసెంబర్21 :** సభలో శ్వేత పత్రాలు పెట్టి గెలుక్కున్నట్లు ఉందని... తమను గెలికి తిట్టించుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో చిట్‌చాట్‌లో దానం మాట్లాడుతూ.. సభలో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడిందన్నారు. పథకాలు ఆలస్యంగా అమలు చేయడానికే శ్వేతపత్రం అని మొదలు పెట్టారన్నారు. ప్రభుత్వం అప్పులు బయటపెడితే భవిషత్ ఇబ్బంది అవుతుందన్నారు. హరీష్ రావు, కేటీఆర్‌కు మంత్రుల కౌంటర్ సరిపోవడం లేదన్నారు. ఇరిగేషన్‌పై హరీష్ ఉతికి ఆరేస్తరన్నారు. మంత్రులు అసలు విషయాలు చెప్పకుండా పైపై వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ పరిపాలనలో జాగ్రత్తగా వెళుతున్నారని.. సీఎం పదవి రేవంత్ చిరకాల వాంఛ అని అన్నారు. రేవంత్ .. అంత ఈజీగా వదులుకోరన్నారు. లక్ష్యం పెట్టుకుని.. రేవంత్ సీఎం అయ్యారని తెలిపారు. రెండేళ్ల క్రితమే కాంగ్రెస్ సీనియర్‌లు రిటైర్డ్ అవుతరు. నేనే సీఎం అని చెప్పాడు. మా ఎమ్మెల్యేలు కొందరు ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుంది అనడం సరికాదు.. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని కేసీఆర్ కూడా చెప్పారని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు.

## నేను మీ విధేయుడను.. తల నరకుతానన్నా సరే

**జగన్ బర్త్‌డే వేడుకల్లో చెల్లుబోయిన సంచలన వ్యాఖ్యలు**

**అంబేద్కర్ కోనసీమ,డిసెంబర్21 :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం నాడు రామ చంద్రపురంలో జరిగాయి. ఈ వేడుకల్లో బీసీ సంక్షేమ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'జగనన్న నన్ను రాజమండ్రి రూరల్‌కి అసెంబ్లీ సీటుకు వెళ్లమన్నారు. అన్నా..నేను మీకు విధేయుడిని...మీరు కత్తి పట్టుకుని నన్ను నరికేస్తానంటే ఎందుకని అడగకుండా తలపెట్టగల సమర్థత, ధైర్యం నాకు ఉన్నాయని చెప్పాను. టికెట్ విషయంలో జగన్ నన్ను అడగక ముందే పిల్లి సుభాష్ చంద్రబోస్‌ని అడిగితే ఆయన కాళ్లు కడిగి తలమీద నీళ్లు జల్లుకుని ఆయనకు అప్పగించేవాడిని. అలా కాకుండా నన్ను ఒక దొంగగానో, వేరేరకంగానో చిత్రీకరించడం బాధించింది. నేను, నా కుమారుడు గాని అవినీతికి పాల్పడ్డారని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా. పార్టీకోసం త్యాగం చేసి వెళుతున్నాను. రామచంద్రపురం నియోజకవర్గంలో మళ్లీ అశాంతి సృష్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 30 ఏళ్ల శత్రువులైన ఎంపీ బోసు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను మిత్రులుగా మార్చిన ఘనుడ్ని నేను. దటీజ్ వేణుగోపాల్. శెట్టి బలిజలకు బోస్ ఒక ఐకాన్. పెద్దాయన వంద మాటలు అన్నా నేను ఏనాడు విమర్శించలేదు. 2019 ఎన్నికల్లో నాకు అడ్రస్ లేదన్నారు..కానీ ప్రజలు నాకు అడ్రస్ ఇచ్చారు. ఇప్పుడు ఇద్దరు కాదు 20 మంది కలిసినా నా అడ్రస్ మారదు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
22-12-2023


## దళపతి 68 చిత్ర టైటిల్ ఖరారు కాలేదు

**చిత్ర నిర్మాత అర్చన కల్పతి స్పష్టీకరణ**



విజయ్ హీరోగా వెంకట ప్రభు దర్శకత్వంలో 'దళపతి 68' చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే! మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభుదేవా, లైలా, స్నేహ ప్రధాన పాత్రధారులు. ఈ చిత్రం టైటిల్ విషయంలో కొద్ది రోజులుగా వస్తున్న వార్తలపై చిత్ర నిర్మాత అర్చన కల్పతి స్పందించారు. దళపతి 68'కు సంబంధించిన కొన్ని అప్‌డేట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటిల్లో నిజం లేదు. మీరంతా మా సినిమాపై చూపిస్తోన్న అభిమానానికి థ్యాంక్స్. వెంకట ప్రభు ఓ కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నారు. 'బాస్', 'పజిల్' అనే టైటిల్స్ ఈ సినిమాకు సంబంధించినవి కావు. మా సినిమా టైటిల్‌ను త్వరలో ప్రకటిస్తాం. అప్పటి వరకూ వెయిట్ చేయండి' అని ట్వీట్ చేశారు ఏజీఎస్ ఎంటర్‌టైనమెంట్ అధినేత అర్చన కల్పతి. స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న ఈ చిత్రంలో విజయ్ డ్యూయల్ రోల్ చేయనున్నారు. హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాల్లో షూటింగ్ జరుగుతోంది. ఇక ఇందులో విజయ్ వింటేజ్ లుక్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఆ కాలంలో తను ఎలా ఉండేవాడో అచ్చంగా అలాగే కనిపించడానికి 'డీ ఏజ్‌నింగ్ టెక్నాలజీ' వాడుతున్నారని కోలీవుడ్ మీడియా చెబుతోంది.

## నేడు ప్రభాస్ సలార్ విడుదల

**డంకీ, సలార్‌ల మధ్య థియేటర్ల గొడవ**




చాలాకాలంగా ఎదురు చూస్తున్న సలార్ నేడు విడుదల కాబోతోంది. అయితే ఉత్తరాదిలో డంకీ కారణంగా సలార్‌కు తక్కువ థియేటర్లు దక్కాయి. దీనిపై నిర్మాతలు మండిపడుతున్నారు. నేషనల్ మల్టీప్లెక్స్ చైన్స్ పీవీఆర్, ఐనాక్స్‌కు ప్రభాస్ నటించిన 'సలార్' టీమ్ నుంచి భారీ షాక్ తగిలింది. ఉత్తరాదిలో షారుక్‌ఖాన్ నటించిన 'డంకీ' చిత్రానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో దక్షిణాది విషయంలో ఝలక్ ఇచ్చారు. నార్త్‌లో 'సలార్'కు అన్యాయం చేయాలని చూస్తే సౌత్ ఇండియాలో సినిమాను ఇచ్చేది లేదని ప్రభాస్ దర్శక నిర్మాతలతో పాటు డిస్ట్రిబ్యూటర్లు కొట్టినట్లు చెప్పడంతో పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యానికి గట్టి షాక్ తగిలింది, అసలు విషయంలోకి వెళ్తే..ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వహించిన 'సలార్' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. షారుక్‌ఖాన్ నటించిన డంకీ దాని కంటే ఒక్క రోజు ముందు గురువారం విడుదలైంది. నార్త్ ఇండియాలో ఆ సినిమాకు పీవీఆర్, ఐనాక్స్ మల్టీప్లెక్స్ సంస్థలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. అధిక సంఖ్యలో థియేటర్లు ఏర్పాటు చేశాయి. ప్రభాస్ కంటే షారుక్‌ఖాన్ కు ఎక్కువ స్క్రీన్స్ ఇవ్వడానికి ప్లాన్ చేశారు. దాంతో ప్రభాస్ నిర్మాతలు వాళ్లకు షాక్ ఇచ్చేలా ఓ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ, తెలంగాణల్లో 'సలార్' బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. అయితే... బుక్ మై షో, పేటీఎం వంటి టికెట్ బుకింగ్ యాప్స్ ఓపెన్ చేసి చూస్తే! పీవీఆర్, ఐనాక్స్ మల్టీప్లెక్స్‌లో బుకింగ్ ఓపెన్ కాలేదు. ఎందుకంటే... ఉత్తరాది రాష్ట్రాల్లో తమ సినిమాకు తక్కువ ఇస్తామని చెప్పినందుకు, దక్షిణాది రాష్ట్రాల్లో కూడా వాళ్ళకు సినిమా ఇవ్వడం మానేశారు. పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యానికి వాళ్ళ స్క్రీన్స్ లో సినిమా విడుదల చేయమని చెప్పేశారు. ఉత్తరాదిలో ప్రభాస్ కంటే షారుఖ్ ఖాన్, దర్శకుడు రాజ్ కుమార్ హిరాణీకి అభిమానులు ఎక్కువ. నార్త్ ఇండియాలో వాళ్ళ ఫ్యాన్ ఫాలోయింగ్ చూసి అక్కడ ప్రయారిటీ ఇవ్వాలని భావించిన పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యం సౌత్ ఇండియాలో పెద్ద మార్కెట్ మిస్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సలార్‌లో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ఉన్నారు. కేరళలో 'బాహుబలి 2' రికార్డులను ఈ సినిమా బ్రేక్ చేసే అవకాశాలున్నాయని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. 'కెజియఫ్'తో ఇండియాలో స్టార్ దర్శకుడిగా ప్రశాంత్ నీల్ గుర్తింపు తెచ్చుకున్నారు. కన్నడలో ఆయన నంబర్ వన్ దర్శకుడు. తెలుగులో ప్రభాస్ మార్కెట్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు.. దక్షిణాదిలో 'సలార్'కు పోటీ లేదు. ఆ సినిమా ఏ థియేటర్లలో ఉంటే ఆ థియేటర్లకు ప్రేక్షకులు వెళ్తారు. దీంతో పీవీఆర్, ఐనాక్స్, మిరాజ్ మల్టీప్లెక్స్ చైన్‌కు లాసు తప్పదు. ఇదంతా తెలుసుకున్న నెటిజన్లు, అభిమానులు డంకీ చిత్రం గురించి ట్రోలింగ్ మొదలుపెట్టారు. అక్కడ షార్‌క్ అయితే... ఇక్కడ ప్రభాస్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# విదేశాలకు వెళ్లాలన్న యువకుల కథే ..డంకీ

రెండు వరస హిట్స్ ఇచ్చిన షారుఖ్ ఖాన్ ఇప్పుడు మూడో సినిమా 'డంకీ'తో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. దీనికి రాజ్ కుమార్ హిరాణి దర్శకుడు, అతను ఇంతకు ముందు 'మున్నాభాయ్', 'లగే రహే మున్నాభాయ్', '3 ఇడియట్స్', 'పీకే', 'సంజు' లాంటి చాలా గొప్ప గొప్ప సినిమాలు చేశారు. ఇప్పుడు ఈ 'డంకీ' సినిమా కి దర్శకత్వం చేశారు. పంజాబ్ లోని ఒక ఊరులో నలుగురు స్నేహితులు ఇంగ్లాండ్ వెళ్లాలని కలలు కంటారు. మను (తాప్సి), సుఖీ సింగ్ (విక్కీ కౌశల్), బగ్గు (విక్రమ్ కొచ్చర్), బల్లి (అనిల్ గ్రోవర్) నలుగురూ ఇంగ్లాండ్ వెళ్లాలని అనుకుంటారు, కానీ వాళ్ళ దగ్గర వీసాలు లేవు, టికెట్స్ కొనడానికి డబ్బులు కూడా లేవు ఇంగ్లీష్ రాదు. ఆ సమయంలో హార్డీ సింగ్ (షారుఖ్ ఖాన్) అనే ఒక సైనికుడు తన ప్రాణాలు కాపాడిన వ్యక్తిని వెతుకుతూ ఆ గ్రామం వస్తాడు, ఆ వ్యక్తి మనుకి అన్న అని తెలుసుకొని, ఇక ఈ నలుగురినీ ఇంగ్లాండ్ పంపించే బాధ్యత తన మీద వేసుకుంటాడు. అదే ఊరులో ఇంగ్లీష్ నేర్పే వ్యక్తి బొమ్మన్ ఇరానీ దగ్గర అందరూ క్లాసుకు వెళతారు. కానీ వీళ్ళకి సరిగా ఇంగ్లీష్ రాకపోవటంతో ఇంగ్లాండ్ కి వెళ్ళడానికి వీసాలు రావు. అప్పుడు హార్డీ సింగ్ ఏమి చేసాడు, ఎలా వీళ్ళని ఇంగ్లాండ్ తీసుకెళ్లాడు, అక్కడ వీళ్ళకి ఎటువంటి సంఘటనలు ఎదురయ్యాయి, చివరికి అందరూ మళ్ళీ ఎటువంటి నిర్ణయం తీసుకున్నారన్నదే 'డంకి' సినిమా కథ. దర్శకుడు రాజ్ కుమార్ హిరాణి తనదైన శైలిలో వినోదాత్మకం తో కూడిన భావోద్వేగాలు బాగా చూపిస్తారు. బాలీవుడ్ లో దర్శకుడిగా అతను చేసినవి ఈ 'డంకి'తో కేవలం ఆరు సినిమాలే అయినా వాటి తాలూకా ప్రభావం చాలా పెద్దగా ఉంటుంది. ఇప్పుడు ఈ 'డంకి' లో 95 దశకంలో పంజాబ్ కి చెందిన ఒక వూరు నుండి నలుగురు కుర్రాళ్ళు డబ్బు సంపాదించి, తమ జీవితాలు బాగుపడాలని అందుకోసం లండన్ వెళ్లాలని కలలు కంటారు. కానీ దానికి వీసా కావాలి, ఇంగ్లీష్ తెలియాలి, కొన్ని పరీక్షలు రాయాలి ఇలా చాలా దాటుకుంటూ వెళ్ళాలి. కానీ ఇంగ్లీష్ రాని, డబ్బులు లేని ఈ నలుగురు దొంగదారిని లండన్ వెళ్ళడానికి నిశ్చయం చేసుకుంటారు. దానికి ఒక మాజీ సైనికుడు హార్డీ సింగ్ సహాయం చేస్తాడు. అయితే ఇక్కడ ఆ నలుగురూ వీసా కోసం పడే బాధలు, కష్టాలు అన్నీ వినోదాత్మకంగా చూపించారు దర్శకుడు రాజ్ కుమార్. ఇందులో ఎన్నో భావోద్వేగాలు కూడా ఉంటాయి. ఇక తీరా వెళ్ళాక అక్కడ ఏమైనా వాళ్ళ బతుకులు, జీవితం బాగుపడిందా అంటే అదీ లేదు, అదీ కాకుండా, సొంత దేశం, సొంత వూరు, సొంత గడ్డ వదులుకొని ఎంత దూరం పోయినా వాళ్ళ మనసులు ఎప్పుడూ ఇక్కడే ఉంటాయి.



మాతృ దేశం, దేశభక్తి ఇవన్నీ అంతర్లీనంగా తనదైన శైలిలో చూపించిన రాజ్ కుమార్ ఈ 'డంకి' సినిమా ద్వారా ఇప్పుడు విదేశాలకి ఇబ్బడిముబ్బడిగా ఎగబడుతున్న యువతకి ఒక సందేశంలా ఈ సినిమా ఉపయోగపడుతుంది. ఎంతో వినోదాత్మకంగా, భావోద్వేగాలతో సన్నివేశాలు ఉంటాయి. రెండో సగంలోనే కొంచెం సాగదీత ఉంటుంది, కానీ అక్కడక్కడా మళ్ళీ భావోద్వేగ సన్నివేశాలతో, దేశభక్తిని మిళితం చేస్తూ చూపించారు. 'డంకి' సినిమా దేశభక్తిని చాటిచెపుతోంది, అలాగే మాతృదేశంలో తనవారందిరితో జీవిచటంలో వున్న సంతోషం, విదేశాలకు కేవలం డబ్బుకోసం వెళ్లడంలో వున్న ఆనందంతో పోలిస్తే అక్కడ ఏమీ ఉండదు అని పరోక్షంగా ఈ సినిమాతో చెప్పారు దర్శకుడు రాజ్ కుమార్.

# యాత్ర-2కు శ్రీకారం




**జగన్ పాదయాత్ర లక్ష్యంగా చిత్రీకరణ**

తెలుగు సినిమా పరిశ్రమలో గత కొంత కాలంగా వరుస బయోపిక్స్ వస్తున్నాయి. పలువురు సినీ తారలతో పాటు క్రీడా, రాజకీయ ప్రముఖుల జీవిత కథల ఆధారంగా చిత్రాలు తెరకెక్కుతున్నాయి. వీటిలో చాలా బయోపిక్స్ మంచి విజయాలను అందుకున్నాయి. అలాంటి వాటిలో 'యాత్ర'దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కింది. మహి వి రాఘవ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2019 ఎలక్షన్స్ ముందు



విడుదల అయ్యింది. ఈ మూవీ మంచి విజయాన్ని అందుకోవడంతో పాటు వైఎస్ జగన్ కు బాగా కలిసి వచ్చింది. యాత్ర' మంచి సక్సెస్ అందుకోవడంతో వైఎస్సార్ తనయుడు, ఆంధ్రప్రదేశ్ తాజా ముఖ్యమంత్రి జీవిత కథ ఆధారంగా సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు డైరెక్టర్ మహి వీ రాఘవ్. 'యాత్ర 2' పేరుతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ హీరో జీవా జగన్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన 'యాత్ర 2' టైటిల్, మోషన్ పోస్టర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. వైఎస్ అభిమానులతో పాటు సినీ అభిమానుల నుంచి మంచి ఆదరణ లభించింది. గురువారం ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బర్త్ డే కావడంతో 'యాత్ర 2'కు సంబంధించి మేకర్స్ కీలక అప్ డేట్ ఇచ్చారు. ఈ మూవీకి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో వైఎస్సార్‌గా మమ్ముట్టి కనిపించగా.. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగా జీవా దర్శనమిచ్చాడు. ఈ పోస్టర్‌ను చూసి వైఎస్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక 'యాత్ర 2' సినిమా వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత నుంచి మొదలవుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రను మెయిన్ గా చూపించబోతున్నట్లు సమాచారం. పాదయాత్రతో మొదలై, ముఖ్యమంత్రి అయ్యే వరకు ఈ సినిమా కథ కొనసాగనుందట. అంతేకాదు, జగన్ పాలనలో ప్రజలు ఎలా ఉన్నారు అనేది కూడా టచ్ చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో జగన్ మీద ప్రతిపక్షాల కుట్రలను కూడా ఈ చిత్రంలో హైలెట్ చేయబోతున్నారట. యాత్ర 2' చిత్రాన్ని త్రి ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. 'యాత్ర' సినిమా ఫిబ్రవరి 8, 2019లో విడుదలకాగా, 'యాత్ర 2' ని కూడా అదే రోజు అంటే ఫిబ్రవరి 8, 2024న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# సంక్రాంతికి కుమ్మేద్దాం

**ఈగిల్‌గా వస్తోన్న రవితేజ**


మాస్ మహారాజా రవితేజ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్' సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా టీజర్, ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రెండూ రవితేజను మునుపెన్నడూ లేని మాస్, యాక్షన్- ప్యాక్డ్ అవతార్‌లో చూపించాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో లాంచ్ చేశారు. యాక్షన్, డ్రామా, లవ్, ఎమోషన్‌తో ట్రైలర్ ప్యాక్డ్‌గా వుంది.ఇంతకుముందు విజయవంతమైన కార్తికేయ 2 చిత్రానికి రాసిన మణిబాబు కరణం పవర్‌ఫుల్ డైలాగ్‌లు రాశారు. కార్తీక్ ఘట్టమనేని లార్జర్ దెన్ లైఫ్ కథతో రవితేజను చాలా అద్భుతంగా చూపించారు. టేకింగ్ టాప్ క్లాస్. కార్తీక్ ఈ సినిమా ఎడిటర్, మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్ ప్లే రాశారు. రవితేజ రెండు విభిన్నమైన గెటప్‌లలో వైవిధ్యం చూపించారు. అతను క్లీన్ షేవ్ లుక్‌లో లవర్‌బాయ్‌గా కనిపిస్తుండగా, గడ్డం, పొడవాటి జుట్టుతో వైల్డ్, రగ్గడ్‌గా కనిపించారు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ 'ఈ సినిమాతో కార్తిక్ రూపంలో మరో మంచి దర్శకుడు రాబోతున్నాడు. సినిమా చాలా బావుంటుంది. తనకి మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. హీరోయిన్స్ కావ్య, అనుపమ చక్కగా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నా హోమ్ ప్రొడక్షన్ లాంటింది. నిర్మాత టిజి విశ్వ ప్రసాద్‌తో మరొక చిత్రం ప్రారంభించబోతున్నాము. దీనితో కలసి హ్యాట్రిక్ హిట్ అయిపోవాలని కోరుకుంటున్నాను.. 'ఈగల్' సినిమాతో జనవరి 13న కుమ్మేద్దాంఅని అన్నారు. ఈ సంక్రాంతికి 'ఈగల్'తో నెక్స్ బ్లాక్‌బస్టర్‌కి సిద్ధమవుతున్నామని తెలిపారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ ఈగల్ సినిమా పండక్కి గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల తదితరులు పాల్గొన్నారు.






జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 22-12-2023


# ఒక్క బంతి వేస్తే రూ. 6 లక్షలకుపైగానే..



ఐపీఎల్ వేలంలో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్లు మిచెల్ స్టార్క్, పాట్ కమ్మిన్స్‌లపై డబ్బుల వర్షం కురిపించారు. మిచెల్ స్టార్క్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసింది. అదే సమయంలో ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ కోసం సన్ రైజర్స్ హైదరాబాద్ రూ.20.50 కోట్లు వెచ్చించింది. ఐపీఎల్ వేలం చరిత్రలో ఓ ఆటగాడి వేలం రూ.20 కోట్లకుపైగా చేరుకోవడం ఇదే తొలిసారి. దీనికి ముందు, ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడు శామ్ కరాన్ నిలిచాడు. %ఖూా% వేలం 2023లో, పంజాబ్ కింగ్స్ 18.50 కోట్లకు శామ్ కరాన్‌ను కొనుగోలు చేసింది. అదే సమయంలో, పాట్ కమిన్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున 14 మ్యాచ్‌లు ఆడితే, అతను తన కోటాలో 4 ఓవర్లు అంటే 336 బంతులు వేస్తాడు. ఇలాంటి పరిస్థితుల్లో ప్యాట్ కమిన్స్ 1 బాల్ ధర రూ.6.1 లక్షలు అవుతుంది. అయితే, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫైనల్‌కు చేరి, ప్యాట్ కమిన్స్ అన్ని మ్యాచ్‌లు ఆడితే, ఆస్ట్రేలియా కెప్టెన్ ఒక్కో బంతి ధర రూ. 5 లక్షలు అవుతుంది.కోల్‌కతా నైట్ రైడర్స్‌లో జరిగే అన్ని మ్యాచ్‌ల్లో మిచెల్ స్టార్క్ ఆడతాడని విశ్వసిస్తున్నారు. మిచెల్ స్టార్క్ 14 మ్యాచ్‌లు ఆడితే, అతను 4 ఓవర్లు అంటే 336 బంతులు వేస్తాడు. ఈ విధంగా చూస్తే మిచెల్ స్టార్క్ 1 బాల్ ధర రూ.7.40 లక్షలు అవుతుంది. కానీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఫైనల్స్‌కు చేరితే, మిచెల్ స్టార్క్ గరిష్టంగా 17 మ్యాచ్‌లు ఆడగలిగితే, అంటే అతను 408 బంతులు వేయగలడు. ఇదే జరిగితే మిచెల్ స్టార్క్ వేసిన 1 బంతి ధర రూ.6.1 లక్షలు అవుతుంది. %ఖూా% 2024 కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు: గ్లెన్ ఫిలిప్స్, సన్వీర్ సింగ్, హెన్రిచ్ క్లాసెన్, భువనేశ్వర్ కుమార్, మయాంక్ అగర్వాల్, టి. నటరాజన్, అన్మోల్‌ప్రీత్ సింగ్, మయాంక్ మార్కండే, ఉపేంద్ర సింగ్ యాదవ్, ఉమ్రాన్ మాలిక్, నితీష్ కుమార్ రెడ్డి, ఫజల్‌హాక్ ఫరూఖీ, షాబాజ్ అహ్మద్, ట్రావిస్ హెడ్, వాన్ పట్‌మిన్, వాన్‌గాస్ పట్మిన్ , జయదేవ్ ఉనద్కత్, ఆకాష్ సింగ్, ఝూతవేద్ సుబ్రమణ్యన్, అబ్దుల్ సమద్, అభిషేక్ శర్మ, ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), మార్కో జాన్సెన్, రాహుల్ త్రిపాఠి, వాషింగ్టన్ సుందర్. %ఖూా% 2024 కోసం కోల్‌కత్తా నైట్ రైడర్స్ జట్టు: జాసన్ రాయ్, నితీష్ రాణా, రింకు సింగ్, శ్రేయాస్ అయ్యర్, రహ్మానుల్లా గుర్బాజ్, ఆండ్రీ రస్సెల్, అనుకూల్ రాయ్, సునీల్ నరైన్, వెంకటేష్ అయ్యర్, హర్షిత్ రానా, సుయాష్ శర్మ, వైభవ్ అరోరా మరియు వరుణ్ చక్రవర్తి, మిచెల్ స్టార్క్, ముజీబ్స్ వద్ద రహ్మాన్, ముజీబ్స్ సకారియా, రమణదీప్ సింగ్, శ్రీకర భరత్, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్, అంక్రిష్ మనీష్ పాండే, సాకిబ్ హుస్సేన్.

# రోహిత్ చాలా తెలివైన క్రికెటర్



ఐపీఎల్ 2024 కోసం ముంబై ఇండియన్స్ హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ఎంచుకున్నప్పటి నుంచి, ఒక ప్రశ్న నిరంతరం చర్చిల్లోకి వస్తోంది. ఇప్పుడు ముంబై ఇండియన్స్ జట్టులో రోహిత్ శర్మ ఎలాంటి పాత్ర పోషిస్తాడనేది ఆ ప్రశ్న. ఈ విషయంపై గత కొద్ది రోజులుగా పలువురు క్రికెట్ నిపుణులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. అయితే, ఇప్పుడు ఈ ప్రశ్నకు ముంబై ఇండియన్స్ గ్లోబల్ క్రికెట్ హెడ్ మహేల జయ వర్ధనే సమాధాన మిచ్చాడు. రోహిత్ పాత్రను వివరించడానికి దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ పాత్రను తీసుకున్నారు. కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత సచిన్ టెండూల్కర్ ముంబై ఇండియన్స్‌కు కీలక పాత్ర పోషించినట్లు, రోహిత్ శర్మ కూడా అదే పాత్ర పోషిస్తాడని జయవర్ధనే చెప్పుకొచ్చాడు. ఈ వెటరన్ శ్రీలంక క్రికెటర్ మాట్లాడుతూ, 'రోహిత్ మైదానంలో, వెలుపల జట్టులో ఉండటం ముంబై ఇండియన్స్ తరువాతి తరానికి మార్గనిర్దేశం చేయడంలో మాకు సహాయపడుతుంది. అతను చాలా తెలివైన క్రికెటర్. రోహిత్‌తో చాలా సన్నిహితంగా పనిచేశాను. అతను కూడా అసాధారణ మానవుడు. మార్గదర్శక వెలుగుగా పనిచేసే ముంబై ఇండియన్స్ వారసత్వంలో అతను భాగమవుతాడని నాకు నమ్మకం ఉంది' అంటూ చెప్పుకొచ్చారు.

మహేల జయవర్ధనే మాట్లాడుతూ, 'ఇంతకుముందు ముంబై ఇండియన్స్‌తో కూడా ఇలాగే జరిగింది. సచిన్ టెండూల్కర్ యువ క్రికెటర్లతో ఆడుతున్నాడు. అతను కెప్టెన్సీని మరొకరికి అప్పగించాడు. ముంబై ఇండియన్స్ సరైన దిశలో వెళుతున్నట్లు నిర్ధారించాడు. రోహిత్ పరిస్థితి కూడా అలాగే ఉంది. మేం ఈ విషయంపై చర్చించాం. ఈ నిర్ణయంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకున్నారు. అభిమానుల ఆగ్రహంపై జయవర్ధనే స్పందించారు. ఈ సమయంలో, జయవర్ధనే సోషల్ మీడియాలో ముంబై ఇండియన్స్ తీసుకున్న ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా క్రికెట్ అభిమానుల స్పందన గురించి కూడా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, 'అభిమానులు ఇలా స్పందించడం సమంజసమే. ప్రతి ఒక్కరూ భావోద్వేగానికి లోనవుతున్నారని, దానిని మనం కూడా గౌరవించాలని నేను భావిస్తున్నాను. అయితే, అదే సమయంలో ఫ్రాంచైజీగా మీరు ఈ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. సచిన్ సమయంలోనూ ఇలాగే జరిగింది' అంటూ సమాధానమిచ్చారు.

## సంజూ శాంసన్‌కు ఇదే చివరి అవకాశం!!



పార్ల్‌లోని బోలాండ్ పార్క్ స్టేడియంలో భారత్ వర్సెస్ సౌతాఫ్రికా జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ సిరీస్ నిర్ణయాత్మకం. 3 వన్డేల సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. కాబట్టి, నేటి మ్యాచ్‌లో గెలిచిన జట్టు ట్రోఫీని కైవసం చేసుకుంటుంది. కాబట్టి, ఈ మ్యాచ్ టీమ్ ఇండియాకు కీలకం. అలాగే, ఓ భారత బ్యాటర్‌కి కూడా ఈ మ్యాచ్ ఎంతో కీలకం కానుంది. ఈ మ్యాచ్‌లోనే రాణిస్తేనే, తదుపరి సిరీస్‌లకు అవకాశం ఉంటుంది. లేకపోతే, ఆ ప్లేయర్ కెరీర్ ప్రమాదంలో పడనుంది. భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన సంజూ శాంసన్‌కు ఇదే చివరి అవకాశం. ఎందుకంటే, జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన తొలి వన్డేలో శాంసన్ బ్యాటింగ్ చేయలేదు. రెండో మ్యాచ్‌లో విఫలమయ్యాడు. మూడో వికెట్ పతనం తర్వాత క్రీజులోకి వచ్చిన శాంసన్ 27వ ఓవర్లో 23 బంతుల్లో 12 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. ఇప్పుడు సిరీస్‌లో చివరి మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. జట్టులో స్థానం నిలబెట్టుకోవడానికి శాంసన్‌కి ఇదే చివరి అవకాశం. ఎందుకంటే, భారత జట్టులో మిడిలార్డర్‌లో ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ లాంటి బలమైన బ్యాట్స్‌మెన్ ఉన్నారు. అతనితో పాటు యువ స్ట్రైకర్లు తిలక్ వర్మ, రింకూ సింగ్ కూడా మెరుస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో శాంసన్ జట్టులో స్థానం నిలబెట్టుకోవాలంటే నేటి మ్యాచ్‌లో ప్రత్యేక ప్రదర్శన చేయాల్సి ఉంది.

## ప్రో కబడ్డీ లీగ్ చరిత్రలో అత్యధిక సూపర్ రైడ్‌లు





ప్రో కబడ్డీ లీగ్ 10వ సీజన్ ప్రస్తుతం జరుగుతోంది. ప్రో కబడ్డీలో ఏదైనా జట్టు ప్రదర్శనలో రైడర్ల సహకారం చాలా ముఖ్యం. చాలా మంది ఆటగాళ్ళు సూపర్ 10ని సాధించడం ద్వారా మ్యాచ్‌లో అద్భుతంగా ముందుకు వెళ్తారు. ఆ సమయంలో, ఎవరైనా రైడర్ సూపర్ రైడ్‌ను కొట్టినట్లయితే, అది మ్యాచ్ గమనాన్ని మార్చగలదు. సూపర్ రైడ్ అనేది ఒక దాడిలో ఆటగాడు ఏకకాలంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లను స్కోర్ చేసే రైడ్. ప్రో కబడ్డీ 2023లో ఇప్పటివరకు చాలా మంది ఆటగాళు ృ సూపర్ రైడ్‌లు చేశారు. అయితే, ఈ కథనంలో మేం చరిత్రలో అత్యధిక సూపర్ రైడ్‌లు చేసిన ఆటగాడి గురించి చెప్పబోతున్నాం. ప్రో కబడ్డీ చరిత్రలో అత్యధిక సూపర్ రైడ్‌లు సాధించిన ముగ్గురు ఆటగాళ్లు.. ప్రో కబడ్డీ లీగ్‌లో వెటరన్ రైడర్ పవన్ సెహ్రావత్ 110 మ్యాచ్‌ల్లో 30 సూపర్ రైడ్‌లు చేసి అత్యధిక సూపర్ రైడ్‌ల పరంగా మూడో స్థానంలో ఉన్నాడు. లో, 53 సూపర్ 10ల సహాయంతో పవన్ 1040 రైడ్ పాయింట్లను సాధించాడు. హై-ఫ్లైలర్ ప్రో కబడ్డీ 2023లో తెలుగు టైటాన్స్ తరఫున ఆడుతున్నాడు. జట్టుకు కెప్టెన్‌గా కూడా ఉన్నాడు.పీకేఎల్ మూడో సీజన్‌లో బెంగళూరు బుల్స్ తరఫున అరంగేట్రం చేసిన పవన్ ఐదో సీజన్‌లో గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ జట్టులోకి వచ్చాడు. అయితే, అతను ఆరో సీజన్‌లో బుల్స్ జట్టులోకి తిరిగి వచ్చాడు. ఎనిమిదో సీజన్ వరకు అక్కడే ఉన్నాడు. ఆరు, ఏడో సీజన్లలో పవన్ తలో 11 సూపర్ రైడ్స్ చేశాడు.ప్రో కబడ్డీ 2023లో, బెంగాల్ వారియర్స్ కెప్టెన్ మణిందర్ సింగ్ 128 మ్యాచ్‌ల్లో 46 సూపర్ రైడ్‌లు చేశాడు. ప్రో కబడ్డీ లీగ్‌లో, మణిందర్ 66 సూపర్ 10లతో 1292 రైడ్ పాయింట్లను కలిగి ఉన్నాడు. గత 6 సీజన్‌లుగా బెంగాల్ వారియర్స్‌లో భాగమైన మణిందర్, ఎనిమిది, తొమ్మిదో సీజన్‌లలో 11-11 సూపర్ రైడ్‌లు చేసి మంచి ప్రదర్శన చేశాడు. ప్రో కబడ్డీ లీగ్ చరిత్రలో అత్యంత విజయవంతమైన రైడర్ అయిన పర్దీప్ నర్వాల్ 158 మ్యాచ్‌లలో 74 సూపర్ రైడ్‌లను తన పేరిట కలిగి ఉన్నాడు. ఇది పూర్తిగా ఆశ్చర్యపరిచే రికార్డు. ప్రో కబడ్డీ 2023లో యూపీ యోధాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న పర్దీప్, ప్రో కబడ్డీ లీగ్‌లో 81 సూపర్ 10ల సహాయంతో ఇప్పటివరకు 1603 రైడ్ పాయింట్‌లు సాధించాడు. 2015లో బెంగళూరు బుల్స్ తరఫున అరంగేట్రం చేసిన పర్దీప్, ఆ తర్వాత పాట్నా పైరేట్స్ జట్టులో భాగమయ్యాడు. ప్రస్తుతం ఎనిమిదో సీజన్ నుంచి యూపీ యోధా జట్టులో ఉన్నాడు. మూడో సీజన్‌లో అత్యధికంగా 10 సూపర్ రైడ్‌లు సాధించిన పర్దీప్, ఐదో సీజన్‌లో 26 మ్యాచ్‌ల్లో 18 సూపర్ రైడ్‌లు సాధించి ఆశ్చర్యపరిచాడు. ఐదో సీజన్‌లోనే, పర్దీప్ ఒక రైడ్‌లో 8 పాయింట్లు, ఒక మ్యాచ్‌లో 34 పాయింట్లు సాధించి అద్భుతమైన రికార్డు సృష్టించాడు. ఏడవ, ఎనిమిదో సీజన్లలో కూడా, పర్దీప్ అత్యధిక సంఖ్యలో సూపర్ రైడ్‌లు చేశాడు.

## ఏ ఆటగాడు ముంబై ఇండియన్స్‌ను వీడటం లేదు!



రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పించడంతో ముంబై ఇండియన్స్‌పై ఫాన్స్ విమర్శలు గుప్పిస్తున్నారు. హార్దిక్ పాండ్యాను కెప్టెన్ చేసిన తర్వాత ఇన్‌స్టాగ్రామ్‌లోనూ ముంబై జట్టును అన్‌ఫాలో అవుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. రోహిత్ కెప్టెన్సీ మార్పుపై జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ అసంతృప్తిగా ఉన్నారని.. వారు కూడా ముంబై జట్టును వీడుతారనే వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. అంతేకాదు హార్దిక్ నాయకత్వంలో తాము ఆడమని చెప్పినట్లూ కూడా వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ స్పందించింది. నెట్టింట వస్తున్న వార్తలు అవాస్తవం అని స్పష్టం చేసింది. 'ఇలాంటి ప్రచారం ఎలా మొదలవుతుందో అర్థం కావడం లేదు. సోషల్ మీడియా ప్రచారం పూర్తిగా అవాస్తవం. ఏ ప్లేయర్ కూడా ముంబైని వీడటం లేదు. మేం ఏ ఆటాడిని కొనుగోలు చేయడం లేదు. కెప్టెన్సీ మార్పుపై రోహిత్ శర్మకు ముందే తెలుసు. అతడితో మాట్లాడాకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని ముంబై ఇండియన్స్ స్పష్టం చేసింది. మరోవైపు మినీ వేలం సందర్భంగా దుబాయ్‌లో ముంబై యజమాని ఆకాశ్ అంబానీ కూడా రోహిత్ గురించి స్పందించాడు. 'రోహిత్ శర్మ విషయంలో ఆందోళన వద్దు. అతడు బ్యాటింగ్ చేస్తాడు' అని అభిమానులతో అన్నాడు. రోహిత్ శర్మను మళ్లీ కెప్టెన్ చేయండి అన్న నినాదాలకు అంబానీ రిప్లై ఇచ్చాడు.

## కోహ్లీ వారి ఫ్రాంచైజీలను వీడి వేలంలోకి వస్తే కాసుల వర్షమే



దుబాయ్ వేదికగా జరిగిన ఐపీఎల్ 2024 మినీ వేలంలో ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్‌కు భారీ ధర పలికిన విషయం తెలిసిందే. కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ అతడిని ఏకంగా రూ. 24.75 కోట్లు వెచ్చించి కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇదే అత్యధిక ధర. మరోవైపు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 20.50 కోట్లు పెట్టి కనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇది రెండో అత్యధిక ధర. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ వేలం విధానం సరిగా లేదని అభిప్రాయపడ్డాడు. 'మిచెల్ స్టార్క్ లీగ్ దశలో మొత్తం 14 మ్యాచులు ఆడి పూర్తి కోటా ఓవర్లు బౌలింగ్ చేస్తే.. అతడు వేసే ఒక్కో బంతి విలువ సుమారు రూ. 7,60,000 అవుతుంది. ఇది చాలా ఆశ్చర్యకరంగా ఉంది. అయితే నా మదిలో ఓ ప్రశ్న ఉంది. ప్రపంచంలో సహా ఐపీఎల్‌లో జస్ప్రీత్ బుమ్రా అత్యుత్తమ బౌలర్. అతడికే రూ.12 కోట్లు చెల్లిస్తే.. స్టార్క్‌కి రూ. 25 కోట్లు ఇస్తున్నారు. ఇది చాలా తప్పు. వారికి డబ్బు వచ్చిందని నేను అసూయపడడం లేదు. ప్రతి ఒక్కరికీ ఎక్కువ డబ్బు రావాలని కోరుకుంటున్నా కానీ.. ఈ విధానం సరిగా లేదు' అని ఆకాశ్ చోప్రా అన్నాడు. 'ఇది ఐపీఎల్. ఒకరికి చాలా తక్కువ, మరొకరికి భారీ మొత్తం ఎలా వస్తుంది?. ఒకవేళ జస్ప్రీత్ బుమ్రా, విరాట్ కోహ్లీ వారి ఫ్రాంఛైజీలను వీడి వేలంలోకి వస్తే.. వారికి కూడా కాసుల వర్షం కురుస్తుంది. కోహ్లీ రూ. 42 కోట్లు, బుమ్రా రూ. 35 కోట్ల ధర పలుకుతారు. ఈ విధానంతో ప్లేయర్స్ మధ్య అసమానతలు ఏర్పడతాయి. ఈ సమస్యకు ఓ పరిష్కారం ఉంది. ఒక ఫ్రాంఛైజీ ఖర్చు చేసే మొత్తం రూ. 200 కోట్లు అయితే .. అందులో రూ.150-175 కోట్లు భారత ఆటగాళ్లను కొనడానికి వెచ్చించాలి. మిగతా డబ్బును విదేశీ ఆటగాళ్లకు కోసం ఖర్చు చేయాలి' అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు.

## ముంబైలో చెలరేగిన పూజా వస్త్రాకర్

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా మొదలైన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా మహిళల జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆసీస్ కెప్టెన్ అలిస్సా హీలీ బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌కి టీం ఇండియా బలమైన ఆటగాళ్లతో బరిలోకి దిగింది. ఇంగ్లండ్‌తో జరిగిన చివరి టెస్టు మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఘన విజయం సాధించింది. అందువల్ల, ఈ మ్యాచ్‌కు అదే ప్లేయింగ్ ఎలెవన్ కొనసాగింది. దీని ప్రకారం షఫాలీ వర్మ, స్మృతి మంధానలు టీమ్‌ఇండియాకు స్టార్టర్‌లుగా బరిలోకి దిగనున్నారు. జెమీమా రోడ్రిగ్స్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తే, 4వ స్థానంలో హీరోయిన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వచ్చే అవకాశం ఉంది. అలాగే, యాస్తికా భాటియా, రిచా ఘోష్ 5, 6వ బ్యాటర్లుగా ఆడనున్నారు. జట్టులో దీప్తి శర్మ, స్నేహ్ రాణా ఆల్‌రౌండర్‌లుగా కనిపించగా, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్ పేసర్లుగా బౌలింగ్ చేయనున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (22-12-23)FFF_times of varha main (13-2).qxd 12/22/2023 5:55 AM Page 9



# కేరళలో పెరుగుతున్న కోవిడ్ కేసులు

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు ఆరోగ్యమంత్రి వీణా జార్జ్. ఈ కేసులపై కేంద్ర ఆరోగ్య శాఖ కూడా అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వాలు అలెర్ట్‌గా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. శ్వాస సంబంధిత వ్యాధుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వీలైనన్ని ఎక్కువ మొత్తంలో టెస్ట్‌లు చేయాల్సిన అవసరముందని వివరించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ సైంటిస్ట్ డాక్టర్ సౌమ్య స్వామినాథన్ ఈ కేసుల పెరుగుదలపై స్పందించారు. కొవిడ్‌ని సాధారణ జలుబులా భావించి తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. ఈ వ్యాధి కారణంగా దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం కనిపించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళలోని కొచ్చి హాస్పిటల్స్‌లో నమోదవుతున్న న్యుమోనియా కేసుల్లో 30? మేర కొవిడ్ పాజిటివ్‌గా ఉంటున్నాయని, ఇదే పరిస్థితి దేశవ్యాప్తంగా ఎదురయ్యే అవకాశముందని అంచనా వేశారు. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఏ‌ఓ.1 వేరియంట్ సోకితే స్వల్ప లక్షణాలే కనిపిస్తుండొచ్చని, కానీ భవిష్యత్‌లో మరి కొన్ని వేరియంట్‌లు రావడానికి ఇది కారణం కావచ్చని అన్నారు. సాధారణ జలుబుతో పోల్చితే కొవిడ్ లక్షణాలు వేరుగా ఉంటాయని వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (చఉఱ÷ుక్ష) కూడా ఈ వేరియంట్‌పై ఆందోళన వ్యక్తం చేసింది. వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్ అంటే...ఓ వేరియంట్ ఇమ్యూనిటీ వలయాన్ని దాటుకుని మరీ వ్యాప్తి చెందడం. ఎప్పటికప్పుడు వైరల్ లక్షణాలనూ మార్చేస్తుందీ వేరియంట్. అందుకు తగ్గట్టుగానే వైద్యంలోనూ మార్పులు చేయాల్సి వస్తుంది. వ్యాక్సిన్‌లు కొత్తగా తయారు చేసుకోవాల్సిందే. అయితే...ప్రజల ప్రాణాలకు ప్రమాదం లేనప్పటికీ ఎక్కువ మందికి సోకే లక్షణముంటుంది ఈ వేరియంట్‌కి. నిపుణులు చెప్పిన వివరాల ప్రకారం..ఈ వైరస్ స్ట్రెయిన్ చాలా సులభంగా రోగ నిరోధక శక్తిని ఛేదించుకోగలదు. అంతే కాదు. అంతే సులభంగా ఇతరులకు వ్యాప్తి చెందుతుంది. అంటే ఇన్‌ఫెక్షన్ రేటు ఎక్కువ. అలా అని..ఇదేదో ప్రమాద కరమైన జబ్బు అని భయపడాల్సిన పని లేదని, జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని హెచ్చరించారు.

## పార్లమెంట్‌లో స్మోక్ బాంబ్

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరు బెంగళూరుకు చెందిన టెకీ కాగా, మరొకరు ఉత్తరప్రదేశ్‌లోని జలౌన్‌కు చెందిన అతుల్‌గా గుర్తించారు. ఆ ఇద్దరిలో టెకీని కర్ణాటకలోని బాగల్‌కోట్‌కు చెందిన రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కుమారుడు సాయికృష్ణగా గుర్తించారు. డిసెంబర్ 13న లోక్‌సభ చాంబర్‌లోకి చొరబ డిన మనోరంజన్‌కు సాయికృష్ణ స్నేహితుడు అని సంబంధిత వర్గాలు తెలిపాయి. సాయి కృష్ణ, మనోరంజన్‌లు బెంగళూరులోని ఓ ఇంజి నీరింగ్ కాలేజీలో బ్యాచ్‌మేట్స్‌గా గుర్తించినట్లు వెల్లడించాయి. ప్రస్తుతం వర్క్‌ఫ్రం హోం చేస్తు న్న సాయికృష్ణను ఢిల్లీ పోలీసులు బుధవారం రాత్రి 10 గంటల సమయంలో బాగల్‌కో ట్‌లోని అతని నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం సాయికృష్ణను ఢిల్లీకి తీసుకొచ్చారు. కాగా, పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటికే ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అరెస్టయిన నిందితుల్లో లోక్‌సభలోకి చొరబడిన మనోరంజన్, సాగర్ శర్మ, పార్లమెంటు వెలుపల పొగ డబ్బాలు ఉ పయోగించిన అమోల్ షిండే, నీలం ఆజాద్‌లు ఉన్నారు. లలిత్ ఝా భద్రతా ఉల్లంఘనకు ప్రధాన సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. లలిత్‌తోపాటు అతనికి సాయం చేసిన మహేష్ కుమావత్‌ను కూడా ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# పదవుల కోసం పార్టీలు మారలేదు

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ కాంగ్రెస్, టీడీపీ, ఎంఐఎంతో పొత్తు పెట్టుకుందని వ్యాఖ్యానించారు. రేవంత్ చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై క్లారిఫికేషన్ ఇచ్చే ప్రయత్నం చేస్తాను. దండం పెడుతా మైక్ కట్ చేయకండి. సిద్దిపేట, గజ్వేల్, ఓల్డ్ సిటీ ప్రజల మీద సీఎం అక్కసు వెళ్లగక్కే ప్రయత్నం చేశారు. సిద్దిపేట లో, గజ్వేల్, ఓల్డ్ సిటీలో కాంగ్రెస్ గెలవలేదనే బాధలో రేవంత్ ఉన్నారు. దాంతో బిల్లులు అక్కడ ప్రజలు కట్టలేదన్నారు. ఇది వాస్తవం కాదు. అక్కడ ఏదాన్న ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుదో, ఒక ఇండస్ట్రియలిస్ట్ ఎవరన్న కట్టకపోతే, ఆ బిల్లులు వసూలు చేయండి తప్ప.. నియోజకవర్గ ప్రజలను బద్నాం చేయడం సబబు కాదు అని సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు. టీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌తో, టీడీపీతో, ఎంఐఎంతో పొత్తు పెట్టుకుందని రేవంత్ వ్యాఖ్యానించారు. అవును మేం పొత్తు పెట్టుకున్నాం. నిజంగా టీఆర్ఎస్ పార్టీ 2004లో కాంగ్రెస్తో పొత్తు పెట్టుకుని, తెలంగాణ ఇస్తామని కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో పెట్టి, రాష్ట్రపతి నోట చెప్పి మీరు మోసం చేశారు కాబట్టే ఆ రోజు టీడీపీతో పొత్తు పెట్టుకున్నాం. మేం టీడీపీతో, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నా.. ఎవరితో పొత్తు పెట్టుకున్నా.. ఈ రాష్ట్ర, దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి తెలంగాణ సాధించాం. మా ప్రయత్నం వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఇవాళ మేం సక్సెస్ అయ్యాం. రాష్టాన్ని సాధించాలనే వ్యూహంలో భాగంగానే పొత్తులు పెట్టుకున్నాం. ముఖ్యమంత్రి ఆయన వ్యక్తిగతంగా పదవుల కోసం పార్టీలు మారిండు తప్ప.. మేం అలా చేయలేదు. మేం ఇతర రాజకీయ పార్టీలతో తెలంగాణ కోసం మాత్రమే పొత్తు పెట్టుకున్నాం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేను అవమానపరిచారు సీఎం. విజ్ఞులైన ప్రజలు మా అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌ను గెలిపించారు. ఎంఐఎం పోటీలో ఉండటంలో వల్లే ఆయన గెలిచారని సీఎం మాట్లాడటం సరికాదు. జూబ్లీహిల్స్ ప్రజలను అవమానపరిచే విధంగా సీఎం మాట్లాడటం సరికాదన్నారు. గజ్వేల్, సిద్దిపేట, ఓల్డ్ సిటీలో ఉన్న ప్రజలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అక్కసు వెళ్లగక్కారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గజ్వేల్, సిద్దిపేట, ఓల్డ్ సిటీ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారని చెప్పారు. బిల్లులు కట్టని వారిని నుంచి డబ్బులు వసూలు చేయాలని, నియోజకవర్గం మొత్తం ప్రజలను నిందించడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తారనే కాంగ్రెస్ తో, తెలుగుదేశం పార్టీలతో పొత్తులు పెట్టుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ మోసం చేస్తే.. ఆ తర్వాత ఎలక్షన్స్ లో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్నామన్నారు.

## విద్యుత్ సంస్థపై ప్రభుత్వం శ్వేతపత్రం

తెలియజేయాలనే శ్వేతపత్రం విడుదల చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పురోగతిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పరి శ్రమల అభివృద్ధికి, వ్యవసాయ రంగం పురోగతికి నమ్మకమైన విద్యుత్ సరఫరానే వెన్నెముక అన్నారు. రవాణా, సమాచార రంగాలకు మనుగడకు విద్యుత్ సరఫరా చాలా ముఖ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రజల నాణ్యమైన జీవనశైలి సూచించేది కూడా విద్యుతేనని చెప్పారు.ప్రభుత్వం తీరును ఎండగడుతూనే గతంలో ఎలా విద్యుత్‌ను సరఫరా చేశామో అని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి చెప్పే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో గత ప్రభుత్వం అనవసరంగా అప్పులు చేసి సంస్థను నష్టాల్లోకి పూడుకుపోయేలా చేసిందని ప్రకటించింది. దీంతో విద్యుత్‌పై జ్యుడిషియల్ విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గురువారం అసెంబ్లీలో విద్యుత్ పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్వేతపత్రం విడుదల చేశారు. దీనిపై సభలో లఘు చర్చ జరుగగా.. విద్యుత్‌పై మూడు అంశాలపై విచారణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు ఎదురుదాడి చేసినం అని అనుకుంటున్నారని.. తొమ్మిదిన్నర ఏళ్లలో వాస్తవాలను సభ ముందు గత ప్రభుత్వం పెట్టలేదన్నారు. విద్యుత్ శాఖను స్కాన్ చేసి వాస్తవాలను సభ ముందు పెడు తు న్నామని తెలిపారు. గత పాలకులు వాస్తవాలను హుందాగా ఒప్పుకోవాలన్నారు. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. విద్యుత్ శాఖలో మూడు అంశాలపై జ్యూడిషియల్ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాన్ని టెండర్లు లేకుండా ఒప్పందం చేసుకున్నారని.. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంపై ఆనాడే తాము పోరాటం చేస్తే మార్షల్‌తో సభ నుంచి బయటకు పంపారన్నారు. ఛత్తీస్‌గడ్ ఒప్పందంపై ఓ అధికారి నిజాలు చెప్తే ఆ ఉద్యోగికి డిమోషన్ ఇచ్చి మారుమూల ప్రాంతాలకు పంపారన్నారు. ఛత్తీస్‌ఘడ్ 1000 మెగావాట్ల ఒప్పందం చేసుకున్నారన్నారు. రూ.1362 కోట్ల భారం ఈ ఒప్పందం వల్ల ప్రభుత్వంపై భారం పడిందని తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలపై జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తామని సీఎం తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు కాలం చెల్లిన సంస్థతో ఒప్పందం చేసుకున్నారన్నారు. ఇండియా బుల్స్ కంపెనీకి న్యాయం జరిగిందని... ప్రభుత్వానికి భారం పడిందని తెలిపారు. సబ్ క్రిటికల్ టెక్నాలజీకి కాలం చెల్లినా దాన్ని ఉ పయోగించి ప్రభుత్వానికి నష్టం చేశారన్నారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టులో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. భద్రాద్రి, యాదద్రి పవర్ ప్రాజెక్టు పై జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేస్తామన్నారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలు భద్రాద్రి, యాదాద్రి పవర్ పాయింట్లపై అవినీతి జరిగిందని.. ఆ అవినీతిపై జ్యుడీషియల్ విచారణ చేస్తామన్నారు. భద్రాద్రి కాలం చెల్లిపోయిందని.. యాదాద్రి నుంచి ఒక్క మెగావాట్ల పవర్ ఉత్పత్తి చెయ్య లేదన్నారు.

# విద్యుత్ అక్రమాలపై వాడీవేడీ చర్చ

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణలో 2,960 మెగావాట్ల విద్యుత్ కేంద్రాలకు అవసరమైన ప్రణాళిక పనులు చేపట్టారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉత్పతి ప్రారంభించిన కొత్త విద్యుత్ కేంద్రాలే తర్వాత కాలంలో తెలంగాణలో నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం రూపకల్పన సమయంలోనే విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి అదనంగా 18 వందల మెగావాట్ల విద్యుత్ వచ్చే విధంగా యూపీయే ప్రభుత్వం సోనియాగాంధీ నాయత్వంలో ప్రత్యేక నిబంధన చట్టంలో రూపొందించడం జరిగిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టి పూర్తి చేసింది కేవలం 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ మాత్రమేనని ఈ ప్రాజెక్టులో ప్రమాణాలకు విరుద్ధంగా సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించటం వల్ల పెట్టుబడి వ్యయం భారీగా పెరిగిందని భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వ్యయంలో కేవలం బొగ్గు సరఫరాకు ఏడాదికి 800 కోట్లు అదనంగా అవుతుందని, రాష్ట్ర విద్యుత్ రంగ ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని, డిస్కంలు రూ. 81 వేల 516 కోట్ల నష్టాల్లో ఉ న్నాయని, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలకు రూ. 28,673 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలు రూ. 28,842 కోట్ల బకాయిలను డిస్కంలకు చెల్లించాల్సి ఉందని, రూ. 14,193 కోట్లు సాగునీటి శాఖ బకాయి ఉందన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో ఇబ్బందులకు ఈ బకాయిలే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రూ. 14,928 కోట్ల సర్దుబాటు ఖర్చులు చెల్లించక పోవటం డిస్కంల ఆర్థిక పరిస్థితిని కుంగదీసిందని, దీంతో రోజువారి విద్యుత్ మనుగడకు భారీగా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్ని ఆర్థిక సవాళ్లు ఉన్న వాటిని అధిగమించి నాణ్యమైన విద్యుత్‌ను అందించటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ అంశంపై మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ..దేశంలో 24 గంటల విద్యుత్‌ను అన్ని రంగాల వినియోగదారులకు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ తన స్టేట్ ఎనర్జీ అండ్ క్లైమెట్ ఇండెక్స్‌లో ప్రకటించిందని గుర్తు చేశారు. తెలంగాణలో విద్యుత్ పరిస్థితిని ఆయన వివరించారు. 2014 జూన్ 2 నాటికి విద్యుత్ సంస్థల ఆస్తులు 44,438 కోట్లు ఉంటే.. అప్పు 22,423 కోట్లు ఉండేదని జగదీశ్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు ఆ అప్పులు 81,016 కోట్లు అవ్వగా.. ఆస్తుల విలువ 1,37,570 కోట్లకు పెంచామని వివరించారు. తెచ్చిన అప్పుతో ఎక్కడా నష్టం జరగలేదని.. ఆస్తులు పెంచామని వివరించారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో పిల్లలకు పరీక్షలు వస్తున్నాయంటే.. పెద్దలకే పెద్ద పరీక్ష ఉండేదని గుర్తు చేశారు. పరీక్షలు వస్తున్నాయంటే.. కిరసనాయిల్ దేవులాడుకురావడం.. క్యాండిల్స్ కొనుక్కొచ్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. ఒకప్పుడు పల్లెల్లో నీళ్లు కావాలంటే బోరుబావుల దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉండేదన్నారు. అలా బోరుబావి దగ్గరికి పోయాక కరెంటు పోతే.. రెండు గంటలా మూడు గంటలా నాలుగు గంటలా ఎన్ని గంటలు అక్కడే ఉండాలో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. బిందెడు నీళ్లు లేకుండా ఇంటికి పోతే ఎసరు పెట్టే పరిస్థితి లేదని గుర్తు చేశారు. ఆనాడు పరిశ్రమలు, వాణిజ్య రంగం, వ్యాపార రంగం, జనరేటర్ లేని ఏ ఒక్క షాపు, ఇన్వర్టర్ లేని ఇల్లు ఉండేదా? అని ప్రశ్నించారు. ప్రపంచంలో పారిశ్రామికవేత్తలు ధర్నా చేసిన మొట్టమొదటి సందర్భం సమైక్య పాలనలోనే హైదరాబాద్‌లో జరిగిందని అన్నారు. ఇదే అంశంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. ముందుగా యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో పెద్ద కుంభకోణం జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ఇందులో 10 వేల కోట్లను జగదీశ్ రెడ్డి తిన్నారని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి ధీటుగా స్పందించారు.కోమటిరెడ్డి చేసిన ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో లేదా కమిషన్‌తో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని జగదీశ్ రెడ్డి కోరారు. ఆ విచారణలో దోషులు దొరికితే వాళ్లకు శిక్ష వేయాలన్నారు. లేదంటే ఆధారాలు లేకుండా అసంబద్ధ ఆరోపణలు చేసిన వారికి శిక్ష పడాలన్నారు. తప్పకుండా ఈ విషయం తేలాలని అన్నారు. ఇటువంటివి చాలా సందర్భాల్లో బయట మాట్లాడుతుంటే విన్నానని.. కానీ ఏ ఒక్కరోజు కూడా రియాక్ట్ కాలేదని చెప్పారు. ఇవన్నీ పనికిమాలిన మాటలు.. అర్థం లేని.. ఆధార రహితమైన మాటలు అని అన్నారు. ఇవన్నీ రికార్డుల్లోకి రావాలనే ఇన్ని రోజులు వెయిట్ చేశానని.. ఇవాళ రికార్డుల్లోకి వచ్చాయని అన్నారు. దీనిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. మూడు అంశాలపై జ్యూడిషియల్ ఎంక్వైరీ చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆ విచారణతో పాటు.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ఆరోపణలపై కూడా విచారణ చేయాలన్నారు. వారు చేసిన ఆరోపణలు అసంబద్ధమైతే తప్పకుండా శిక్ష పడాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. అది మీరు చేయగలుగుతారా? ప్రజా కోర్టులో తేలుస్తామా అనేది చూడాలన్నారు. అయితే వాస్తవ పరిస్థితులను కాదని గతం గురించి మాజీమంత్రి మాట్లాడడంపై సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు అభ్యంతరం చెప్పారు. తరవాత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యతు÷– పేరుతో అక్రమాలు జరిగాయని, దీనిపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని అన్నారు.

# దమ్ముంటే గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు చేపట్టండి

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు టేకాఫ్ చేయండని డిమాండ్ చేశారు. నేదునూరు, శంకర్‌పల్లిలో ఇప్పుడు ఆ ప్రాజెక్టులు పెడుతామని ప్రభుత్వం హామీ ఇవ్వాలి. ఇవాళ నోటికొచ్చినట్టు అవమానిస్తున్నారు. అక్కడ అక్బరుద్దీన్ ఒవైసీని, ఇక్కడ మేం మాట్లాడుతుంటే మమ్మల్ని సీఎం అవమానిస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో విద్యుత్ కష్టాలకు కాంగ్రెస్ పార్టీనే కారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. నీళ్లు, బొగ్గు లేని రాయలసీమలో, బొగ్గు లేని విజయవాడలో థర్మల్ పవర్ కేంద్రాలు నెలకొల్పుతారు. తెలంగాణలో ఆ రోజు విద్యుత్ కేంద్రాలు కట్టకుండా, రాష్ట్రం ఏర్పడే నాటికి 27 వందల మెగావాట్ల లోటు నష్టాలతో తమకు అప్పజెప్పారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో విద్యుత్ రంగ పరిస్థితిపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 55 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్ర, నిర్వాకాన్ని వైట్ పేపర్‌లో చాలా గొప్పగా స్పష్టంగా చెప్పింది. మాకు ప్రజలు 11 సార్లు అవకాశం ఇస్తే 2014 నాటికి ఆరు గంటల కరెంట్ మాత్రమే ఇచ్చామని, అంతటి అసమర్థత, చేతకానితనం మాది అని వారే ఒప్పుకున్నారు అని కేటీఆర్ తెలిపారు. కడపలో రాయలసీమ థర్మల్ పవర్ కేంద్రం పెట్టారు. అక్కడ బొగ్గు ఉందా..? నీళ్ల ఉ న్నాయా..? విజయవాడలో బొగ్గు ఉందా..? ఇవాళ బాగా మాట్లాడుతున్నారు. తెలంగాణలో ఆ రోజు విద్యుత్ కేంద్రాలు కట్టకుండా, రాష్ట్రం ఏర్పడే నాటికి 27 వందల మెగావాట్ల లోటు నష్టాలతో తమకు అప్పజెప్పారు. మానకొండూరు నియోజకవర్గంలోని నేదునూరు, చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్‌పల్లిలో ఆనాడు యూపీఏ ప్రభుత్వం గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు నెలకొల్పుతామని భూసేకరణ చేశారు. టీఆర్ఎస్ పార్టీగా ఆనాడు ఒక్క దగ్గర ధర్నా చేయలేదు. ఒక వ్యక్తికి వ్యతిరేకంగా ధర్నా చేయలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న గ్యాస్ ఆధారిత కేంద్రాలు ఎందుకు పెట్టడం లేదు అని నిరసన వ్యక్తం చేశాం. బొగ్గు లేని విజయవాడలో థర్మల్ పవర్ కేంద్రం ఎందుకు పెడుతారు..బొగ్గు, నీళ్లు లేని రాయలసీమలో ఎందుకు పెడుతారు..? అని నాడు తెలంగాణ ప్రయోజనాల కోసం తెలంగాణ బిడ్డలుగా గట్టిగా కొట్లాడినం. నిరసనలు వ్యక్తం చేశాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కనీస వేతనాలు ఇవ్వడంలో జగన్ విఫలం

## అంగన్‌వాడీల సమ్మెపై ఇంత నిర్లక్ష్యమా




**అమరావతి,డిసెంబర్21 :** కనీస వేతనం కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా.. ఏపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. కష్టపడి సాగు చేసుకునే వారి భూములు తీసుకుని.. ట్యాబులు ఇస్తున్నారని ఆయన విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీలో అంగన్వాడీలు సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. వాలంటీర్ల చేత అంగన్వాడీ వ్యవస్థను ఎలా నడుపుతారని ప్రశ్నించారు.'అంగనవాడీల గురించి పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. కనీస వేతనం కోసం సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో 13,600 వేతనం ఇస్తున్నారు. ఇక్కడ అంగన్వాడీల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి. వ్యవసాయ పంపు సెట్టుకి 20 వేల కోట్లు వెచ్చించారు. ఎవరి కోసం డబ్బుని మురుక్కాలవల్లో పోస్తున్నారు. ప్రధాని మోదీ కోసమా, బీజేపీ కోసమా? ఈ డబ్బు ఖర్చు చేసేది. కష్టపడి సాగు చేసుకునే వారి భూములు తీసుకుని ట్యాబులు ఇస్తున్నారు' అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ..' బలవంతంగా తాళాలు పగలకొట్టి గొడవను ఎక్కువ చేస్తున్నారు. 5 సంవత్సరాల తరువాత ఇదా వాలంటీర్లకు ఇచ్చే గౌరవం. ఆర్థికంగా డబ్బులు లేవని సాకు చూపించి.. అంగన్వాడీలను పట్టించుకో వడం లేదు. 26వ తేదీ అంగన్వాడీల సమస్య పరిష్కారాని డెడ్ లైన్ పెడుతున్నాం. సమస్య పరిష్కారం చేయకుండా పోలీసులను పంపితే.. మేమంతా బరిలోకి దిగుతాం. 143 మంది ఎంపీల సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం కాదా?. బీజేపీ అసమర్థత వల్లనే పార్లమెంటులో గొడవలు జరుగుతున్నాయి. కేంద్ర హొమ్ మినిస్టర్ కి బాధ్యత లేదా?. 26 జిల్లాల్లో రేపు నిరసనలకు నిర్ణయం తీసుకున్నాం' అని చెప్పారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే**

**చర్యలు తప్పవు**

**డిఆర్డిఎ డిఆర్డిఓ మట్టపల్లి సంపత్ రావు**

**కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**






టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

నిర్దేశించిన లక్ష్యాల్ని సకాలంలో పూర్తి చేయకుండా విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గ్రామీణ అభివృద్ధి అధికారి మట్టపల్లి సంపత్ రావు సెర్ప్ సిబ్బందిని హెచ్చరించారు. గురువారం డిఆర్డిఎ జిల్లా కార్యాలయంలో ఏపీఎంలకు, సీసీలకు సెర్ప్ అన్ని విభాగాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి డిఆర్డిఓ మట్టపల్లి సంపత్ రావు. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 30 వరకు నిర్దేశించిన లక్ష్యాలను 100% పూర్తి చేయుటకు క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పనిచేయని వివోఏలకు జీతాలు ఆపాలన్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే సీసీలకు చర్యలు తప్పవని హెచ్చరించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు గ్రామైక్య సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ శ్రీనిధి, పిఎంఎఫ్ఎంఈ, పిఎంఈపి, ఫుడ్ ప్రాసెసింగ్ మొదలగు రుణాల ద్వారా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను నెలకొల్పి ఆర్థిక సుస్థిరతను సాధించుటకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అంతేకాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం డిఆర్డిఓ మట్టపల్లి సంపత్ రావు నేతృత్వంలో క్రైస్తవ సోదరులు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఒకరికొకరు అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ గొట్టే శ్రీనివాస్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు (డిపిఎం)లు మునిగాల దయాకర్, సరిత, అనిత, ఏపీఎంలు సుధాకర్, వేణు, ప్రేమ్, రాజ్, గీత జిల్లాలోని వివిధ మండలాల ఏపీఎంలు, సీసీలు అశోక్, సుధాకర్, కృష్ణమూర్తి, వేణు, కుమారస్వామి, కొమురయ్య, రమేష్, సునీత, సుజాత, శోభ, వనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాహితి ఇన్‌ఫ్రా ఆస్తుల అటాచ్ చేసిన ఇడి

**హైదరాబాద్,డిసెంబర్21 :** సాహితి ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన స్థిరాస్తులను గురువారం ఈడీ ఎటాచ్ చేసింది. సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్ ఇండియా ప్రైవేట్ లిమి టెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బి.లక్ష్మీనారాయణ, మాజీ డైరెక్టర్ పూర్ణచంద్రారావు, వారి కుటుంబ సభ్యులకు చెందినరూ. 161.50 కోట్ల ఆస్తులను సీజ్ చేసింది. 2022 డిసెంబర్ లో సాహితీ ఇన్ఫా గ్రూప్ ఎండీ లక్ష్మీనారాయణని హైదరా బాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అమీన్‌పూర్ లో ప్రీ లాంచ్ పేరుతో 2500 మంది కష్టమర్ల దగ్గర సాహితీ గ్రూప్ రూ.900 కోట్లు వసూలు చేసి వెంచర్‌ని స్టార్ట్ చేయలేదనే అభియోగాలు ఉన్నాయి. దీనిపై కస్టమర్ల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రాజెక్ట్ ఫెయిల్ కావడంతో 18 శాతం వడ్డీతో డబ్బులు తిరిగిస్తానని లక్ష్మీనారాయణ చెక్స్ ఇచ్చారు. చెక్కులు బౌన్స్ అవడంతో సీసీఎస్ లో బాధితులు కాంప్లెయింట్ చేశారు.

## ఆరు గ్యారెంటీలతో మభ్య పెట్టారు: కడియం

**హైదరాబాద్,డిసెంబర్21 :** కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్‌లో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారన్నారు. నెలకు 4 వేల భృతి హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు నిరుద్యోగ భృతి పై మాట మార్చి.. ఇవ్వడం లేదని అసెంబ్లీలో ఆర్థిక మంత్రి ప్రకటించారని కడియం తెలిపారు. రైతులు రెండు లక్షల రుణం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారని.. ధాన్యానికి మద్దతు ధరతో పాటు రు.500 బోనస్ ఇస్తామన్నారని కడియం పేర్కొన్నారు. ఈ మూడు హామీలపై కాంగ్రెస్ మాట తప్పిందన్నారు.

## నేటినుంచి వైకుంఠ ఏకాదశి టిక్కెట్ల విక్రయం

**ఏర్పాట్లు చేసిన టిటిడి**

**టిక్కెట్ ఉన్నవారికే దర్శనాలు**

**తిరుపతి,డిసెంబర్21 :** తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి నేటినుంచి టిక్కెట్లు విక్రయించనున్నారు. డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి తిరుపతిలోని 9 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్ల ద్వారా సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు మంజూరు చేస్తామని టీటీడీ జేఈవో శ్రీమతి సదా భార్గవి తెలిపారు. తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, గోవిందరాజస్వామి సత్రాలు, భూదేవి కాంప్లెక్స్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, జీవకోన హైస్కూల్, బైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్, ఎంఆర్ పల్లిలోని జడ్‌పి హైస్కూల్‌లో కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కౌంటర్లలో 4 లక్షలకు పైగా సర్వదర్శనం టోకెన్ల కోటా పూర్తయ్యేవరకు మంజూరు చేస్తామని వెల్లడించారు. కౌంటర్ల వద్ద ప్రత్యేకంగా క్యూలైన్లు, బారీకేడ్లు ఏర్పాటు చేశామని, వేచి ఉండే భక్తులకు తాగు నీరు, అల్పాహారం, టీ, కాఫీ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. టోకెన్లు, టికెట్లు పొందిన భక్తులను 24 గంటలు ముందు మాత్రమే తిరుమలకు అనుమతిస్తామన్నారు. దర్శన టోకెన్లు ఉన్నవారిని మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామని, టోకెన్లు లేని భక్తులు తిరుమలకు వెళ్లవచ్చు గానీ దర్శనానికి అనుమతించబడరని, ఈ విషయాలను కౌంటర్ల వద్ద అనౌన్స్‌మెంట్ చేస్తామని చెప్పారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066